




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 10 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 332 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నేటి నుంచే పార్లమెంటు



# మనమే ఛాంపియన్స్

### ఫైనల్లో కివీస్‌పై భారత్ విజయం
### స్పిన్నర్ల విజృంభణ జూ సత్తా చాటిన రోహిత్
### మూడోసారి ట్రోఫీ కైవసం



దుబాయ్: ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలిచింది. ఆశించిన రీతిలోనే నలుగురు స్పిన్నర్లు ప్రత్యర్థిని కట్టడి చేయగా.. బ్యాటింగ్‌లో కెప్టెన్ రోహిత్ (76), శ్రేయాస్ (48) నిలకడ చూపారు. దీంతో ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తద్వారా 2000లో ఇదే టోర్నీ ఫైనల్లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్టయ్యింది. అలాగే భారత్ ఖాతాలో ఇది మూడో (2002, 2013, 2025) చాంపియన్స్ ట్రోఫీ. మరోవైపు తాజా టోర్నీలో భారత్ ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ గెలవడం విశేషం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కివీస్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ (63), బ్రేస్‌వెల్ (53 నాటౌట్) అర్ధసెంచరీలు సాధించగా రచిన్ (37), ఫిలిప్స్ (34) సహకారం అందించారు. కుల్దీప్, వరుణ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి గెలిచింది. గిల్ (31), అక్షర్ (29) రాణించారు. స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా రోహిత్, 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా రచిన్ రవీంద్ర నిలిచారు.

**శతక భాగస్వామ్యంతో..:** ఓ మాదిరి ఛేదనలో భారత్‌కు మెరుపు ఆరంభమే దక్కింది. కానీ కివీస్ బౌలర్ల పోరాటంతో ఈ పోరు దాదాపు ఆఖరి ఓవర్ వరకు సాగి కాస్త ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి నుంచీ రోహిత్ తన సహజశైలిలోనే చెలరేగాడు. ఈసారి చక్కగా క్రీజులో కుదురుకొని ఎక్కడా తగ్గకుండా బౌండరీలతో బెదరగొట్టాడు. గిల్‌కన్నా ఎక్కువగా తనే స్ట్రయికింగ్ తీసుకుంటూ స్కోరును పరిగెత్తించాడు. తొలి ఓవర్‌లోనే సిక్సర్ బాదిన అతడు రెండో ఓవర్‌లో రెండు ఫోర్లతో మరింత ఒత్తిడి పెంచాడు. ఇక ఎనిమిదో ఓవర్‌లో రోహిత్ 6,4,4తో 14 పరుగులు వచ్చాయి. ఈ జోరుతో హిట్‌మ్యాన్ ఫిఫ్టీ 41 బంతుల్లోనే పూర్తయ్యింది. అలాగే జట్టు స్కోరు 17 ఓవర్లలోనే 100 పరుగులకు చేరింది. కానీ ఈ దశలో కివీస్‌కు కాస్త ఊరట లభించింది. నిలకడగా సహకరిస్తున్న గిల్‌ను 19వ ఓవర్‌లో శాంట్నర్ అవుట్ చేశాడు. అతడి క్యాచ్‌ను

# టన్నెల్‌లో బయటపడుతున్న మనుషుల ఆనవాళ్లు!



ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్‌లో కీలక పురోగతి కనిపించింది. రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమై నేటికి 16 రోజులు పూర్తి అయిన విషయం తెలిసిందే. ఈ రోజు(ఆదివారం) టన్నెల్‌లోని ఎండ్ పాయింట్ వద్ద బురదలో మనుషుల ఆనవాళ్లు లభిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి మనిషి చర్మాన్ని రెస్క్యూ టీమ్ గుర్తించినట్లు తెలుస్తోంది. మరింత లోతుకు తవ్వితే మరింత ఆచూకీ లభించే అవకాశం ఉంది. తవ్వకాలు జరిగే ప్రాంతాన్ని టన్నెల్ ఎండ్‌పాయింట్‌లో కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన విషయం తెలిసిందే.దాంతో.. ఆయా ప్రదేశాల్లో ర్యాట్ హోల్ మైనర్లు తవ్వకాలు చేపట్టారు. ఈ తవ్వకాలు పూర్తికావస్తుండడంతో కార్మికుల ఆనవాళ్లు లభ్యమైనట్లు తెలుస్తోంది. టన్నెల్‌లో మినీ జేసీబీలతో శిథిలాలు తొలగిస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. టన్నెల్ ఎండ్ పాయింట్ సమీపంలో %ుదీవీ% మిషన్ ముందు భాగం పూర్తిగా బురదలో కూరుకుపోయింది. %ుదీవీ% మిషన్ వెనుకభాగం శకలాల తొలగింపు వేగంగా సాగుతుంది. రెండు మినీ ప్రొక్లెయిన్స్ ఉపయోగించి %ుదీవీ% శకలాలు తొలగిస్తున్నారు రెస్క్యూ టీమ్.

# ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## దిగొచ్చిన సర్కార్! ఇక ఆ భయం లేనట్లే..

**హైదరాబాద్, మార్చి 9 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వచ్చేముందు సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతోపాటు చేతి వాచ్‌లు కూడా బయటే వదిలేసి రావాలని, వాటితో పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమని ఆంక్షలు పెట్టింది. దీంతో ఇంటర్ పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థుల స్మార్ట్, రిస్ట్ వాచ్‌లను అనుమతించలేదు. తొలి రోజు నుంచే విద్యార్థులు చేతికి వాచ్‌లు లేకుండానే పరీక్షలకు హాజరవుతున్నారు. మరోవైపు అధికారులు సమయాన్ని సూచిస్తూ అర గంటకు ఒకసారి గంట కొడతారని, ఇన్విజిలేటర్లు కూడా సమయం



# 1.83 లక్షల కోట్ల పెట్టుబడులు

## పలు కంపెనీలతో సర్కారు ఎంవోయూలు
## 15 నెలల్లో సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం




**హైదరాబాద్ మార్చి 9 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇందులో ప్రధానంగా పారిశ్రామిక రంగంలో ఎక్కువగా పెట్టుబడులు సమకూరాయని తెలిపాయి. ఈ 15 నెలల కాలంలో రూ.1.83 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయని పేర్కొన్నాయి. కాంగ్రెస్ అధికార పీఠం చేపట్టిన నాటి నుంచి సాధించిన పెట్టుబడులను సర్కారు వర్గాలు వెల్లడించాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చింది. పాలనా పగ్గాలు చేపట్టిన

# అభ్యర్థిత్వం అనూహ్యం

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి, శంకర్‌నాయక్

**ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం**
**ఒక సీటు మిత్రపక్షం సీపీఐకి కేటాయింపు**
**అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం**
**ఎస్సీ, ఎస్టీతోపాటు మహిళకు సీటు కేటాయింపు**
**అనూహ్యంగా తెరపైకి రాములమ్మ పేరు**
**ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే అవకాశం!**
**అద్దంకి దయాకర్‌కు ఎట్టకేలకు దక్కిన చాన్స్**
**శంకర్‌నాయక్‌కు సీనియర్ నేతలందరి మద్దతు**
**అంతా సీఎం రేవంత్‌రెడ్డి సూచించిన వారే!**
**నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు**

**హైదరాబాద్ మార్చి 9 (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు తెర పడింది. అయితే అనూహ్యంగా పార్టీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, సుదీర్ఘకాలంగా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ విజయశాంతి పేర్లను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటి ంచింది. ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఈ మేరకు ప్రతిపాదనను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



# మనమే ఛాంపియన్స్

ఎక్స్‌ట్రా కవర్‌లో ఫిలిప్స్ అమాంతం గాల్లోకి ఎగిరి ఒంటి చేత్తో పట్టేయడం హైలైట్‌గా నిలిచింది. దీంతో తొలి వికెట్‌కు 105 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. తర్వాతి ఓవర్‌లోనే విరాట్ (1)ను బ్రేస్‌వెల్ అవుట్ చేయడంతో స్టేడియం ఒక్కసారిగా మూగబోయింది. విరాట్ రివ్యూకు వెళ్లినా ఫలితం లేకపోయింది. రెండు వికెట్లు వేగంగా కోల్పోవడంతో జట్టు ఆటతీరులోనూ మార్పు కనిపించింది. బ్రేస్‌వెల్ పకడ్బందీ బంతులకు రోహిత్-శ్రేయాస్ అతి జాగ్రత్తగా ఆడాల్సి వచ్చింది. ఓ దశలో 12 బంతుల్లో ఒక్క పరుగే రావడంతో ఓపిక నశించిన రోహిత్ రచిన్ ఓవర్‌లో ముందుకొచ్చి భారీషాట్ కొట్టే యత్నంలో స్టంపౌటయ్యాడు. అటు స్పిన్నర్లు మధ్య ఓవర్లలో కట్టడి చేయడంతో సాధించాల్సిన రన్‌రేట్ ఆరు దాటింది. అక్షర్ సహాయంతో అడపాదడపా శ్రేయాస్ బౌండరీలు సాధించినా కివీస్ బౌలర్లదే పైచేయి అయ్యింది. ఈ దశలో జేమిసన్ అతడి సులువైన క్యాచ్‌ను వదిలేసినా... స్వల్ప వ్యవధిలోనే రచిన్ అద్భుత క్యాచ్‌కు శ్రేయాస్ వెనుదిరగాల్సి వచ్చింది. అప్పటికే ఈ జోడీ మధ్య నాలుగో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం సమకూరింది. మరోవైపు బ్రేస్‌వెల్ విసిరిన చివరి ఓవర్‌లో అనవసర షాట్‌కు వెళ్లి అక్షర్ పెవిలియన్‌కు చేరాడు. ఈ దశలో మ్యాచ్ నువ్వానేనా అన్న రీతికి చేరింది. అయుతే ఆఖర్లో రాహుల్‌కు జతగా హార్దిక్ (18) జోరు చూపాడు. 24 బంతుల్లో 21 రన్స్ కావాల్సిన వేళ హార్దిక్ ఓ సిక్స్, ఫోర్‌తో పరిస్థితి తేలిక చేశాడు. 48వ ఓవర్‌లో తను క్యాచ్ అవుటైనా అప్పటికే ఫలితం తేలిపోయింది. తర్వాతి ఓవర్‌లో ఓ ఫోర్‌తో జడేజా మ్యాచ్‌ను ముగించాడు.

కివీస్ జోరుకు స్పిన్నర్ల బ్రేక్: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కివీస్ ఆరంభం, ముగింపుల్లో అదరగొట్టినా.. మధ్య ఓవర్లలో భారత స్పిన్నర్ల ధాటికి కుదేలైంది. లేదంటే 300 స్కోరు దాటేదే. అయితే ఫీల్డింగ్‌లో రోహిత్ సేన నాలుగు క్యాచ్‌లు జారవిడిచినా స్కోరు అతికష్టంగా 250కి చేరింది. చివర్లో బ్రేస్‌వెల్ వేగంగా ఆడాడు. సెమీసలో శతకం సాధించి ఊపుమీదున్న ఓపెనర్ రచిన్ కళ్లుచెదిరే షాట్లతో ఆకట్టుకున్నాడు. నాలుగో ఓవర్‌లో 6,4,4.. ఐదో ఓవర్‌లో రెండు వరుస ఫోర్లతో వణికించాడు. అతడికి యంగ్ (15) సహకరించడంతో స్కోరు 7 ఓవర్లలోనే 50 దాటింది. కానీ ప్రమాదకరంగా మారిన ఈ జోడీని స్పిన్నర్ వరుణ్ విడదీశాడు. యంగ్‌ను ఎల్బీ చేయడంతో తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక తొలి పవర్‌ప్లేలో 69/1 స్కోరుతో జోరు మీదున్న కివీసకు కుల్దీప్ తన వరుస ఓవర్లలో గట్టి ఝలక్ ఇచ్చాడు. ముందుగా ఓ గూగ్లీతో రచిన్‌ను క్లీన్ బౌల్డ్ చేయగా, తర్వాత వెటరన్ విలియమ్సన్ (11)ను రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్‌కు చేర్చాడు. అక్కడి నుంచి స్పిన్నర్ల హవా ఆరంభం కావడంతో కివీస్ పరుగుల కోసం చెమటోడ్చింది. 15-26 ఓవర్ల మధ్య కనీసం ఫోర్ కూడా సాధించకపోగా లాథమ్ (14) వికెట్‌ను కూడా కోల్పోయింది. చివరకు 81 బంతుల తర్వాత ఫిలిప్స్ ఓ సిక్సర్‌తో మురిపించాడు. 38వ ఓవర్‌లో ఫిలిప్సను వరుణ్ బౌల్డ్ చేయడంతో మిచెల్‌తో కలిసి ఐదో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వికెట్లు పడుతున్నా మిచెల్ మాత్రం ఓపికగా ఆడుతూ అర్ధసెంచరీ పూర్తి చేశాడు. 46వ ఓవర్‌లో రెండు ఫోర్లు బాదాక అతను వెనుదిరిగినా, బ్రేస్‌వెల్ ధాటికి ఆఖరి ఐదు ఓవర్లలో జట్టు 50 రన్స్ రాబట్టడం విశేషం.

స్కోరుబోర్డు

న్యూజిలాండ్: యంగ్ (ఎల్బీ) వరుణ్ 15బీ రచిన్ (బి) కుల్దీప్ 37బీ విలియమ్సన్ (సి అండ్ బి) కుల్దీప్ 11బీ మిచెల్ (సి) రోహిత్ (బి) షమి 63బీ లాథమ్ (ఎల్బీ) జడేజా 14బీ ఫిలిప్స్ (బి) వరుణ్ 34బీ బ్రేస్‌వెల్ (నాటౌట్) 53బీ శాంట్నర్ (కోహ్లీ/రోహిత్-రనౌట్) 8బీ స్మిత్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు: 16బీ మొత్తం: 50 ఓవర్లలో 251/7. వికెట్ల పతనం: 1-57, 2-69, 3-75, 4-108, 5-165, 6-211, 7-239బీ బౌలింగ్: షమి 9-0-74-1బీ హార్దిక్ 3-0-30-0బీ వరుణ్ 10-0-45-2బీ కుల్దీప్ 10-0-40-2బీ అక్షర్ 8-0-29-0బీ జడేజా 10-0-30-1.

భారత్: రోహిత్ (స్టంప్-లాథమ్) (బి) రచిన్ 76బీ గిల్ (సి) ఫిలిప్స్ (బి) శాంట్నర్ 31బీ విరాట్ (ఎల్బీ) బ్రేస్‌వెల్ 1బీ శ్రేయాస్ (సి) రచిన్ (బి) శాంట్నర్ 48బీ అక్షర్ (సి) ఓరౌర్కే (బి) బ్రేస్‌వెల్ 29బీ రాహుల్ (నాటౌట్) 34బీ హార్దిక్ (సి అండ్ బి) జేమిసన్ 18బీ జడేజా (నాటౌట్) 9బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 49 ఓవర్లలో 254/6బీ వికెట్ల పతనం: 1-105, 2-106, 3-122, 4-183, 5-203, 6-241.బౌలింగ్: జేమిసన్ 5-0-24-1బీ ఓరౌర్కే 7-0-56-0బీ స్మిత్ 2-0-22-0బీ శాంట్నర్ 10-0-46-2బీ రచిన్ 10-1-47-1బీ బ్రేస్‌వెల్ 10-1-28-2బీ ఫిలిప్స్ 5-0-31-0.

గతేడాది టీ20 వరల్డ్‌కప్.. తాజాగా మన ఖాతాలో మరో ఐసీసీ టైటిల్. ఎప్పుడో పుష్కర కాలం కింద దక్కిన చాంపియన్స్ ట్రోఫీ (సీటీ) తిరిగి టీమిండియా గూటికి చేరింది. అజేయ ఆటతీరుతో, అన్ని విభాగాల్లోనూ అదరగొడుతూ వహ్వా అనిపించుకున్న రోహిత్ సేన మూడో సీటీని సగర్వంగా అందుకుంది. అయితే ప్రమాదకర న్యూజిలాండ్ ఫైనల్లో అంత సులువుగా పట్టు వీడలేదు. భారత స్పిన్నర్ల ధాటికి ఆ జట్టు చేసింది 251 పరుగులే. ఛేదనలో రోహిత్ ధనాధన్ ఆటతీరుకు 17 ఓవర్లలోనే భారత్ స్కోరు 100కి చేరింది. ఈ దశలో సునాయాస విజయం ఖాయమనిపించినా.. మధ్య ఓవర్లలో పోటీలోకి వచ్చిన కివీస్ ఆటను రసవత్తరంగా మార్చింది. 31-40 ఓవర్ల మధ్య 55 పరుగులే ఇచ్చి గుబులు రేపింది. కానీ శ్రేయాస్, రాహుల్ సంయమన ఆటతీరు చూపారు. చివరికి జడేజా విన్నింగ్ ఫోర్‌తో మ్యాచ్‌ను ముగించిన భారత్.. కోట్లాది మంది అభిమానులను సంబరాల్లో ముంచెత్తింది.

వన్డే చరిత్రలో అత్యధికంగా 15 సార్లు వరుసగా టాస్ ఓడిన జట్టుగా భారత్. 2011-13 మధ్య నెదర్లాండ్స్ 11సార్లు వరుసగా టాస్ కోల్పోయింది.

చాంపియన్స్ ట్రోఫీ ఓ ఎడిషన్‌లో అత్యధిక స్కోరు సాధించిన కివీస్ ప్లేయర్‌గా రచిన్ రవీంద్ర. మొత్తం 263 పరుగులు చేసిన రచిన్.. 2017 టోర్నీలో విలియమ్సన్ 244 పరుగుల రికార్డును అధిగమించాడు. కాగా, ఓవరాల్‌గా ఓ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా వెస్టిండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ (474 పరుగులు) టాప్‌లో ఉన్నాడు.

భారత్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రెండో ఆటగాడిగా కోహ్లీ. మూడు ఫార్మాట్లలో కలిపి విరాట్ 550 మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించాడు. కాగా, సచిన్ 664 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. ?538 మ్యాచ్‌లతో ధోనీ, 509 మ్యాచ్‌లతో ద్రవిడ్ మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు.

చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకొన్న రెండో భారత బౌలర్‌గా షమి. 9 ఓవర్లు బౌల్ చేసిన షమి 8.20 ఎకానమీతో 74 పరుగులిచ్చి.. ఓ వికెట్ పడగొట్టాడు. 2013 టోర్నీలో దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో ఉమేశ్ యాదవ్ 10 ఓవర్లలో 1/75 టాప్‌లో ఉన్నాడు.

టోర్నీలో ఎక్కువ జీవనదానాలు లభించిన ఆటగాడిగా రచిన్. అతడు ఐదుసార్లు అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకొన్నాడు. ఫైనల్ మ్యాచ్‌లోనే షమి, అయ్యర్ రెండుసార్లు రచిన్‌కు లైఫ్ ఇచ్చారు.

ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లను చేజార్చారు. ఓ నాకౌట్ మ్యాచ్‌లో టీమిండియా ఆటగాళ్లు ఇన్ని క్యాచ్‌లు వదిలేయడం చాలా అరుదు. రచిన్ ఇచ్చిన క్యాచ్‌లను షమి, అయ్యర్ నేలపాలు చేశారు. అయితే, అయ్యర్ క్యాచ్‌ను వదిలేసినప్పుడు స్టాండ్స్‌లో అనుష్క శర్మ రియాక్షన్ నెట్‌లో వైరల్‌గా మారింది. 38 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద మిచెల్ ఇచ్చిన క్లిష్టమైన క్యాచ్‌ను మిడ్‌వికెట్‌లో రోహిత్ అందుకోలేక పోయాడు. ఇక, ఫిలిప్స్ కొట్టిన క్యాచ్‌ను గిల్ చేజార్చాడు.

12

కెప్టెన్‌గా వన్డేల్లో రోహిత్ వరుసగా కోల్పోయిన టాస్‌లు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో హిట్‌మ్యాన్ చివరిసారి టాస్ గెలిచాడు. 1998-99 మధ్య వెస్టిండీస్ సారథి బ్రియాన్ లారా 12 సార్లు వరుసగా టాస్ ఓడాడు. ఈ రికార్డును రోహిత్ సమం చేశాడు.

కన్నీళ్లు పెట్టుకొన్న హెన్రీ..

గాయంతో ఫైనల్‌కు దూరమైన కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ కన్నీళ్లు పెట్టుకొన్నాడు. భుజం నొప్పితో అతడు బాధపడుతున్నాడు. మ్యాచ్ సమయానికి కోలుకొంటాడని భావించారు. కాగా, ఉదయం నిర్వహించిన ఫిట్‌నెస్ టెస్టులో హెన్రీ విఫలం కావడంతో అతడికి తుదిజట్టులో చోటుదక్కలేదు. దీంతో అతడు భావోద్వేగాన్ని అదుపు చేసుకోలేక పోయాడు.

రోహిత్‌కు కోహ్లీ సలహా

న్యూజిలాండ్ ఓపెనర్లు యంగ్, రచిన్ పవర్‌ప్లేలో దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. పైగా ఏడో ఓవర్‌లో రచిన్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను షమి చేజార్చాడు. దీంతో రోహిత్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. షమి చేతికి బంతి బలంగా తగలడంతో అతడు నొప్పితో విలవిల్లాడు. ఈ సమయంలో ఫిజియో చికిత్స చేస్తుండగా.. రోహిత్‌తో కోహ్లీ మాట్లాడుతూ కనిపించాడు. ఫీల్డింగ్‌లో మార్పుచేర్పులు చేయాలని సూచించాడు. ఆ తర్వాతి ఓవర్‌లో వరుణ్‌ను రంగంలోకి దించగా.. అతడు యంగ్‌ను ఎల్బీ చేసి జట్టుకు బ్రేక్ ఇచ్చాడు.

వరుణ్‌కు గాయం

కీలక సమయంలో యంగ్, ఫిలిప్సను అవుట్ చేసిన వరుణ్.. కెప్టెన్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొన్నాడు. అయితే, మ్యాచ్ మధ్యలో అతడు కుంటుతూ కనిపించాడు. తన కోటా ఓవర్లు పూర్తి చేసుకొన్న తర్వాత కానీ అతడు మైదానం వీడలేదు. ఇన్నింగ్స్ బ్రేక్‌లో తన కాలు నొప్పిగా ఉందని.. పెయిన్ కిల్లర్ తీసుకోవాలని వరుణ్ చెప్పాడు.

కళ్లు చెదిరే రీతిలో గిల్ క్యాచ్‌ను పట్టేసిన గ్లెన్ ఫిలిప్స్

అసాధారణం.. అపూర్వం..

చాంపియన్స్ ట్రోఫీని మూడుసార్లు గెలిచిన ఏకైక జట్టుగా నిలిచిన టీమిండియాకు శుభాకాంక్షలు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అసాధారణమైన ఆట.. అపూర్వమైన విజయం.. భారత క్రికెట్ జట్టు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నెగ్గడం గర్వంగా ఉంది. టోర్నమెంట్ ఆద్యంతం అద్భుతంగా ఆడారు. మన ఆటగాళ్లకు అభినందనలు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఈ గెలుపుతో భారత జట్టులోని సభ్యులంతా కోట్లాది మంది హృదయాలను గర్వంతో ఉప్పొంగేలా చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

భారత జట్టు అమోఘమైన ఆటతీరుతో చాంపియన్‌గా నిలిచి మరోసారి సత్తా చాటింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అద్భుతమైన విజయంతో భారత జట్టు మరోసారి మనల్ని గర్వపడేలా చేసింది. జట్టు చూపిన అంకితభావం, సాధించిన ఘనతకు అభినందనలు.

ఏపీ సీఎం చంద్రబాబు

దూకుడుగా ఆడాలనుకుంటా..

టోర్నీ ఆసాంతం మా ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన కనబర్చారు. ఇక దూకుడుగా ఆడడం నా నైజం కాదు. కానీ అలా ఆడాలని కోరుకునేవాణ్ణి. అయితే విభిన్నంగా ఆడాలంటే టీమ్ మేనేజ్‌మెంట్ ప్రోత్సాహం తప్పనిసరి. అప్పటి కోచ్ ద్రవిడ్, తాజాగా గంభీర్‌తోనూ ఇదే విషయం చర్చించి ఫలితం సాధించా. నేను వన్డేల నుంచి రిటైరవుతున్నట్టు వస్తున్న వార్తలు నిజం కావు.

కెప్టెన్ రోహిత్ శర్మ

'టాప్'లో నిలిపే వైదొలగాలి

ఇదో అద్భుత విజయం. ఆసీస్ టూర్‌లో దారుణ పరాభవం తర్వాత తిరిగి పుంజుకోవాలని గట్టిగా భావించాం. అందుకే చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ప్రత్యేకమైంది. యువ ఆటగాళ్లతో నేనెక్కువగా మాట్లాడుతూ అనుభవాలను పంచుకుంటా. ఒకవేళ ఎవరైనా కెరీర్ నుంచి వైదొలిగితే జట్టును అత్యున్నత స్థానంలో నిలిపాకే వెళ్లాలి. ఇప్పుడు మా జట్టులో 8-10 ఏళ్ల కాలానికి ప్రపంచ క్రికెట్‌ను శాసించగల ఆటగాళ్లు ఉన్నారు.

-విరాట్ కోహ్లీ

ఐసీసీ ఫైనల్స్‌లో టీమిండియా

టోర్నీ స్థానం కెప్టెన్

1983 వన్డే వరల్డ్‌కప్ విజేత కపిల్ దేవ్
2000 చాంపియన్స్ ట్రోఫీ రన్నరప్ గంగూలీ
2002 చాంపియన్స్ ట్రోఫీ విజేత గంగూలీ
2003 వన్డే వరల్డ్‌కప్ రన్నరప్ గంగూలీ
2007 టీ20 వరల్డ్‌కప్ విజేత ధోనీ
2011 వన్డే వరల్డ్‌కప్ విజేత ధోనీ
2013 చాంపియన్స్ ట్రోఫీ విజేత ధోనీ
2014 టీ20 వరల్డ్ కప్ రన్నరప్ ధోనీ
2017 చాంపియన్స్ ట్రోఫీ రన్నరప్ కోహ్లీ
2021 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప రన్నరప్ కోహ్లీ
2023 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప రన్నరప్ రోహిత్
2023 వన్డే వరల్డ్‌కప్ రన్నరప్ రోహిత్
2024 టీ20 వరల్డ్‌కప్ విజేత రోహిత్

2025 చాంపియన్స్ ట్రోపీ విజేత రోహిత్

చాంపియన్స్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్‌లో కూడా టాస్ నెగ్గకుండా టోర్నీ విజేతగా నిలిచిన ఏకైక జట్టుగా భారత్.

# అభ్యర్థిత్వం అనూహ్యం

(సంస్థాగత వ్యవహారాలు) ప్రకటించారు. మొత్తం ఐదు సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా.. పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి నాలుగు సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మిత్రధర్మంలో భాగంగా ఆ పార్టీకి ఇచ్చింది. మొత్తంగా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీతోపాటు ఒక మహిళకు అవకాశం కల్పించింది.

రేవంత్‌రెడ్డి సూచించిన అభ్యర్థులకే!

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా తనకు కావాల్సిన వారికి దక్కించుకున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. అద్దంకి దయాకర్‌కు సరైన సమయంలో అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయమే ఢిల్లీకి రావాల్సి ఉంది. అయితే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో వారు పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లోనే అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన చర్చలు జరిపారు. ఆ మేరకే కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాగా, ఈ దఫా ఓసీలకు సీటు కేటాయించొద్దని అధిష్ఠానం నిర్ణయించడంతో ఎమ్మెల్సీ సీటుపై ఆశలు పెట్టుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నిరాశ ఎదురైంది. ఆయనతోపాటు రేసులో చివరిదాకా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ నేత జెట్టి కుసుమ్‌కుమార్‌కూ నిరాశే ఎదురైంది.

ఎట్టకేలకు అద్దంకికి అవకాశం..

తెలంగాణ ఏర్పడిన దగ్గర్నుంచీ అద్దంకి దయాకర్‌ను ఊరిస్తూ వస్తున్న చట్టసభల్లో ప్రాతినిథ్యం.. ఎట్టకేలకు దక్కనుంది. 2014, 2018 ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దయాకర్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో తుంగతుర్తి సీటును మందుల సామేలుకు ఇచ్చిన అధిష్ఠానం.. అద్దంకికి ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చింది. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును తొలుత అద్దంకి దయాకర్‌కు ఖరారు చేసినా.. చివరి క్షణంలో అభ్యర్థిని మార్చేసింది. ఈ దఫా ఎమ్మెల్సీ సీటు కూడా చివరి వరకూ సస్పెన్స్‌గానే నిలిచింది. ఈ సీటును మాదిగకు కేటాయించాలా.. లేక మాలకు కేటాయించాలా అన్న తర్జన భర్జన నడిచింది. ఒక దశలో మాదిగ, మాల సామాజిక వర్గాలకు చెరోటి కేటాయించాలన్న అంశంపైనా చర్చ నడిచింది. అయితే సీపీఐకి ఒక సీటు కేటాయించడంతో రెండు సామాజిక వర్గాల్లో ఒక దానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌తో ఫోన్ ద్వారా చర్చలు జరిపిన అధిష్ఠానం.. చివరికి అద్దంకి దయాకర్ పేరును ఖరారు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే అద్దంకి దయాకర్‌కు అభ్యర్థిత్వం లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన దయాకర్ అద్దంకి దయాకర్ విద్యార్థి దశ నుంచి సామాజిక, విద్యార్థి ఉద్యమాల్లో పనిచేశారు.

అధిష్ఠానం ఆశీర్వాదంతో విజయశాంతి

తొలుత వెండితెరపై, ఆ తర్వాత రాజకీయాల్లోనూ ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగిన విజయశాంతి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల రేసులో అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఇటీవల ఆమె అధిష్ఠానం పెద్దలను కలిసి తన అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు చేసుకున్నారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సోనియా సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన విజయశాంతి.. 2018 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. అయితే ఆ పార్టీ రాజకీయాల్లో ఇమడలేక 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆమె చేరే సమయంలోనే పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ సీటు ఇస్తామని అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే హామీ ఇచ్చారు. అధిష్ఠానాన్ని కలిసిన విజయశాంతి ఈ హామీని గుర్తు చేసినట్లు చెబుతున్నారు. ఈ హామీతోపాటు బీసీ మహిళ కోటాలో విజయశాంతిని అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించింది. అయితే విజయశాంతిని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆమె మూలాలకు సంబంధించిన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. 2005లో తల్లి తెలంగాణపార్టీని స్థాపించిన తొలిరోజుల్లో తన స్వస్థలం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం రామన్నగూడెంగా విజయశాంతి ప్రకటించుకున్న సంగతి తెలిసిందే.

సామాన్య కార్యకర్త నుంచి ఎదిగిన శంకర్‌నాయక్

కేతావత్ శంకర్‌నాయక్.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగారు. ప్రస్తుతం నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్‌నాయక్.. జానారెడ్డికి సన్నిహితుడిగా పేరుంది. దీనికితోడు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచారు. పార్టీలో 30ఏళ్ల సీనియారిటీ ఉండడం కూడా శంకర్‌నాయక్‌కు కలిసొచ్చింది. శంకర్‌నాయక్ స్వగ్రామం నల్లగొండ జిల్లాలోని కేతావత్ తండా. డిగ్రీ పూర్తయిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన శంకర్‌నాయక్ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. సొంత మండలం దామరచర్ల నుంచి రెండు పర్యాయాలు జడ్పీటీసీ సభ్యుడిగా, ఒక పర్యాయం ఎంపీపీగా ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలూ జనరల్ స్థానం నుంచే శంకర్‌నాయక్ ఎన్నికవడం రాజకీయాల్లో అప్పట్లో విశేషంగా చెప్పుకొన్నారు.

నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు సోమవారం సాయంత్రం 3 గంటలకు ముగియనుంది. ఇప్పటి దాకా 4 నామినేషన్లు దాఖలైనా.. వాటిలో ఒక్కటీ ప్రధాన పార్టీల నుంచి వచ్చినవి కావు. ఈ నామినేషన్లు.. స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడం లాంఛనమే. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలకు అభ్యర్థులను ప్రతిపాదించేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోవడంతో ఆ రెండు పార్టీలూ తమ అభ్యర్థులను రంగంలోకి దింపే అవకాశం లేదు. బీజేపీ.. తన అభ్యర్థిని రంగంలోకి దించాలంటే బీఆర్ఎస్ మద్దతు తీసుకోవడం ఒక్కటే మార్గం. అయితే బీఆర్ఎస్ మద్దతు తీసుకునే ప్రసక్తే ఉండదంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇక ఎంఐఎం తన అభ్యర్థిని రంగంలోకి దింపాలంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఒకరి మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులను ప్రకటించి, ఒకటి సీపీఐకి ఇవ్వడంతో ఆ పార్టీ మద్దతు ఎంఐఎంకు లభించే అవకాశం లేదు.

# ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

చెబుతారని ఇటీవల బోర్డు కార్యదర్శి ప్రకటించారుఅయితే రాష్ట్రంలో చాలా చోట్ల ఈ విధానాన్ని పాటించలేదని ఫిర్యాదులు వచ్చాయి. సమయం తెలియక విద్యార్థులు ఆందోళన చెందారు. సమయం తెలియక పరీక్షలను సరిగ్గా రాయలేకపోయామని పలువురు విద్యార్థులు తమ తల్లితండ్రులకు చెప్పడంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో గోడ గడియారాలను ఏర్పాటు చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. సోమవారం పరీక్ష ప్రారంభమయ్యే నాటికి అన్ని కేంద్రాల్లోని గదుల్లో గడియారాలు సిద్ధం చేయాలని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య జిల్లాల ఇంటర్ అధికారులను శనివారం ఆదేశించారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,532 ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు తాజా నిర్ణయంతో అన్ని కేంద్రాల్లోని పరీక్ష గదుల్లో గోడ గడియారాలను ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు కృష్ణ ఆదిత్య శనివారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారుల (డీఐఈఓ)కు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో గోడ గడియారం కొనుగోలుకు రూ.100 చొప్పున మంజూరు చేశామని ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే వాల్ క్లాక్ రూ.100కు రాదని, మరికొంత సొమ్ము చెల్లించి అధికారులే గడియారాలు కొని పరీక్షా కేంద్రాలకు సరఫరా చేయాలని పలువురు ఇంటర్ బోర్డును కోరారు. కాగా తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 20 వరకు జరగనున్నాయి. ఆయా తేదీల్లో రోజూ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.

# నేటి నుంచే పార్లమెంటు

న్యూఢిల్లీ, మార్చి 9 : పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలు ఉన్నాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష సభ్యుల మ?ధ్య తొలి రోజు నుంచే వాగ్యుద్ధాలు జరగనున్నాయి. హింసాకాండతో అతలాకుతలమైన మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనకూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సోమవారమే లోక్‌సభ ఆమోదముద్ర కోరనున్నారు. ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌కు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోతున్నారు. ఇక ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు రానుంది. మణిపూర్‌లో రెండేళ్లుగా జరుగుతున్న హింసను అదుపు చేయలేక.. గత నెలలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి రావడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ఆగకపోవడంపై సర్కారును నిలదీయనున్నాయి. మరోవైపు వక్ఫ్ బిల్లును పరిశీలించేందుకు వేసిన సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ)లో తమ అభ్యంతరాలను తిరస్కరించి కేవలం ఎన్డీయే సభ్యుల ఆమోదంతో బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ప్రతిపక్ష సభ్యులు గత సమావేశాల్లోనే గందరగోళం సృష్టించారు.

ప్రతిపక్షాలు ఎంత గొడవ చేసినా సాధ్యమైనంత త్వరలో వక్ఫ్ బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇండియా కూటమి పార్టీలన్నీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించేందుకు వ్యూహ రచన చేస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు, సహకార సంఘాల్లో పనిచేసే వ్యక్తులకు తగిన శిక్షణను అందించేందుకు త్రిభువన్ సహకారీ బిల్లును కూడా ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రం ద్వారా హిందీని దక్షిణాదిపై రుద్దడం, భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టరాదని డీఎంకే సహా పలు పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# 1.83 లక్షల కోట్ల పెట్టుబడులు

నెల రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో స్విట్జర్లాండ్‌లోని దావోసలో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్నారు. ఆ సమావేశంలో దాదాపు రూ.50 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించింది. ఆ కంపెనీల్లో ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ కూడా ఉంది. ఆ తర్వాతా రాష్ట్రానికి పెట్టుబడు లు కొనసాగాయి. ముఖ్యంగా పరిశ్రమలకు కావాల్సిన అనుమతులన్నీ సా?ధ్యమైనంత త్వరగా ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభు త్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంది. గతంలో పరిశ్రమల శాఖకు వచ్చిన దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండేవి. కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చిన తర్వాత ఈఅంశంపై ప్రధానంగా దృష్టి పెట్టింది.

పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి.. అర్హత, సామ ర్థ్యం కలిగిన కంపెనీలకు గరిష్ఠంగా 30రోజుల్లో అనుమతులివ్వడం మొదలుపెట్టింది. దీంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందు కు ఆసక్తి చూపారు. ఈ పెట్టుబడుల్లో ప్రధానంగా రెన్యువబు ల్ ఎనర్జీ రంగంలో అదానీ గ్రూప్‌తో పాటు ప్రముఖ దిగ్గజ కంపెనీలు ఎంతో ఆసక్తిని చూపిస్తున్నాయి. 2024 డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వం రెన్యువబుల్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. ఆ తర్వాత ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్ పాలసీ ని కూడా ప్రకటించింది. ఇది పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఉండటంతో పెట్టుబడిదారులు ముందుకొచ్చారు. జాతీ య, అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు ఈ రంగంలో ఇప్పటికే భారీగా పెట్టుబడులు ప్రకటించాయి. ఈ ఏడాది జనవరిలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం రెండోసారి దావోసకు వెళ్లింది. అక్కడ రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. కాగా, ఈ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా 70వేలు, పరోక్షంగా 1.50లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అధికార వర్గాలు తెలిపాయి.

తేదీ కంపెనీ పెట్టుబడి (రూ.కోట్లలో) రంగం ఉద్యోగాలు
17జనవరి 2024 గోడీ ప్రైవేటు లిమిటెడ్ రూ.8,000 ఎనర్జీ స్టోరేజ్ 6000
22 జనవరి 2024 సన్ పెట్రో కెమికల్స్ రూ.45,500 రెన్యువబుల్ ఎనర్జీ 7000
22 జనవరి 2024 మెగా ఇంజనీరింగ్ రూ.15,000 రెన్యువబుల్ ఎనర్జీ 7250
22 జనవరి 2024 జేఎసడబ్ల్యూ లిమిటెడ్ రూ.800 ఏరోస్పేస్, డిఫెన్స్ 200
23 జనవరి 2024 అమెజాన్ వెబ్‌సర్వీస్ రూ.60,000 ఐటీ, డేటా సెంటర్స్ 49550
23 జనవరి 2024 టిల్‌మ్యాన్ రూ.15,000 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 49000
గ్లోబల్ హెూల్డింగ్స్
జనవరి 2025 సీటీఆర్ఎల్ఎస- రూ.10,000 ఐటీ, డేటా సెంటర్స్ 3600

డేటాసెంటర్స్
జనవరి 2025 స్కైరూట్ ఏరోస్పేస్ రూ.500 ఏరోస్పేస్ ఐ-
8 డిసెంబరు 2024 లెన్స్‌కార్ట్ రూ.1500 తయారీ రంగం 2100
8డిసెంబరు 2024 ప్రీమియర్ ఎనర్జీస్ రూ.4300 రెన్యువబుల్ ఎనర్జీ 4300
8 డిసెంబరు 2024 ఆజాద్ ఇంజనీరింగ్ రూ.800 ఏరోస్పేస్, డిఫెన్స్ 600
4 మార్చి 2025 సింగరేణి కాలరీస్ రూ.22,000 థర్మల్ ఎనర్జీ ం

# కొక్కెర వ్యాధితో 12వేల కోళ్ల మృతి

**పౌల్ట్రీ రైతుకు రూ.20 లక్షల మేర నష్టం**

**రంగారెడ్డి జిల్లా నానక్‌నగర్‌లో ఘటన**

**మెదక్ జిల్లాలో 3,500 నాటు కోళ్లు..**

యాచారం/నర్సాపూర్, మార్చి 9 : ఒకవైపు బర్డ్‌ఫ్లూ కలకలం సృష్టిస్తుండగా.. కొక్కెర వ్యాధి సైతం విజృంభిస్తోంది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నానక్‌నగర్‌లో ఆదివారం ఒక్క రోజే ఏకంగా 12,200 బాయిలర్ కోళ్లు వీవీఎన్‌డీ(కొక్కెర)వ్యాధితో మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనతో రూ.20లక్షల వరకు నష్టం వాటిల్లిందని పౌల్ట్రీ రైతు చల్ల కృష్ణారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఇదే గ్రామంలో రెండు రోజుల క్రితం ముత్యాల వెంకటరెడ్డికి చెందిన ఫామ్‌లో 7 వేల కోళ్లు మృతి చెందగా.. 10లక్షల వరకు నష్టం వాటిల్లింది.

ఈ విషయమై పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ వివరణ కోరగా... ఆదివారం కోళ్లు చనిపోయినట్లు తన దృష్టికి రాలేదన్నారు. సోమవారం ఆయా గ్రామాలకు వెళ్లి పరిశీలిస్తానని చెప్పారు. మరోవైపు.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్‌లోనూ పాతులోత్ ప్రసాద్ కోళ్ల ఫామ్‌లో 3,500 నాటు కోళ్లు అనారోగ్యానికి గురై మృతి చెందాయి. సుమారు రూ.8 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



# మహిళా రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతం..

**వ్యవసాయ సంక్షోభం తో మహిళల ఆహార, ఆర్థిక భాధలు మరింత పెరుగుతాయి .**
**బానిసత్వ, ఫ్యూడల్ భావజాలం నుంచి బయటకు రావాలి..**






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 9 (అక్షరంన్యూస్)**

వ్యవసాయ సంక్షోభం మూలం గా మహిళలు మరింత ఆహార, ఆర్థిక భాధలు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆర్థిక దోపిడీ నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు భావజాల ఆధిపత్యంతో పాలకవర్గాలు ముందుకు సాగుతున్నాయని ప్రజలు ముఖ్యంగా మహిళలు బానిసత్వ, ఫ్యూడల్ భావజాలం నుంచి బయటకు వచ్చి ఆధునిక సమాజం పరిణామాలు అర్థం చేసుకోవాలని బొంతు రాంబాబు అన్నారు.

మహిళా రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వైరా లో సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతం గా నిర్వహించారు. చింత నిప్పు సులోచన, దుగ్గినేని సౌజన్య, అడపా వెంకటలక్ష్మి, చెరకు మల్లి రాధా,పేరసాని కళావతి వివిధ ఆటల్లో విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మహిళా రైతు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ శీలం పకిరమ్మ మాట్లాడుతూ ఆర్థిక బాధలు,సంక్షోభాలు నుంచి ప్రజలను దృష్టి మరలించేదుకు సంప్రదాయ వాదం పేరుతో మనుషులు మధ్య చీలికలు తెచ్చే భావజాలం నుంచి బయటకు రావాలని కోరారు. వ్యవసాయ రంగం మరింత సంక్షోభం వైపు కేంద్ర ప్రభుత్వం నెట్టు తుంది అన్నారు. మహిళలను నగదు బదిలీల తో భ్రమ పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించి రైతులపై భారం వేస్తున్నారని అన్నారు . వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే పోరాటం మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, చింత నిప్పు సులోచన, కిలారు లక్ష్మి, అమరనేని విజయ,చంద్ర జయ, చింత నిప్పు ఉషా, చెరుకు మల్లి రాధా, తాతా నాగమణి, వడ్లమూడి ఇందిరా, పాసంగులపాటి బేబి,అడపా వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, నర్వనేని పద్మా, దొడ్డపనేని జ్యోతి, మజీద్ బి, గాలి అరుణ, గట్టమ్మ , పద్మా , లావణ్య , చింత నిప్పు చలపతిరావు,కిలారు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు .

**మహిళా రైతు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ శీలం పకిరమ్మ**
**కో కన్వీనర్లు గా బొంతు సమత,గుడ్డూరు ఉమ ,బి విజయ**

వైరా లో జరిగిన మహిళా రైతు ఖమ్మం జిల్లా సదస్సు లో మహిళా రైతు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గా శీలం పకిరమ్మ సహాయ కన్వీనర్లు గా వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, గుడ్డూరు ఉమ బి విజయ తోపాటు మరో 16 మంది జిల్లా కమిటీ సభ్యులు గా ఎన్నికయ్యారు.

# రుద్రాక్ష బ్రహ్మాము కు బిజెపి నాయకుల పరామర్శ...



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి /9 తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడుగ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం ను తల్లాడ బిజెపి
పార్టీ అధ్యక్షుడు చల్లా నాగులు తల్లాడ మండల నాయకులు ఆదివారం తన స్వగృహం నందు కలిసి పరామర్శించారు. ఇటీవలే గుండె శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రుద్రాక్ష బ్రహ్మం ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు చల్లా నాగులు మాట్లాడుతూ రాజకీయాలతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని, ప్రజా సమస్యలు తీర్చుకుంటూనే ఆరోగ్యం కాపాడుకోవాలని త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో గడుపుతూ ప్రజా సమస్యలపై పనిచేయాలని మండల అధ్యక్షుడు చల్లా నాగులు సూచించారు. పార్టీలకతీతంగా ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తి రుద్రాక్ష బ్రహ్మం, త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రుద్రాక్ష బ్రహ్మ మాట్లాడుతూ పార్టీ ఏదైనా తనను పరామర్శించడానికి అధ్యక్షులు చల్లా నాయకులు మరియు మండల నాయకులు తనను కలిసి పరామర్శించడం సంతోషంగా ఉందని, మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న తర్వాత అధ్యక్షుడిగా మీరు చేస్తున్న సేవలు కార్యక్రమాలు చాలా సంతోషంగా ఉందని ఇలానే పార్టీని మరింత ప్రతిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని చల్లా నాగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్ ,సంగీతం సాయిచంద్,పులి వెంకటేశ్వర్లు,ఉద్దగిరి రామారావు, చౌడ నాగేశ్వరావు,బెల్లంకొండ
రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం స్వావలంబన దిశగా అడుగులు వేయాలని రేండ్ల శారద కుమారస్వామి

**- కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేత**





**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 09 అక్షరం న్యూస్:**

మహిళలు స్వయం స్వావలంబన దిశగా అడుగులు వేయాలని రేండ్ల శారద కుమార్ స్వామి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం కల్వచర్ల గ్రామ మహిళలకు గతంలో ర్.స్.కే ఆపన్న హస్తం ద్వారా రేండ్ల శారద కుమారస్వామి నాలుగు బ్యాచులుగా మహిళలకి ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఇప్పిచ్చి వారికి పరీక్షలు నిర్వహించి శనివారం ఎన్ ఎ సి ఆధ్వర్యంలో మహిళలకి సర్టిఫికెట్లు మరియు ఒక చిరు బహుమతిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ మహిళలు స్వయం స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆలోచించి వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో గమనించి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్ఎస్ కే ఆపన్నహస్తం ద్వారా నేర్చుకున్న మహిళలందరూ నేర్చుకున్న తమ విద్యను ఆచరణలో పెట్టడంతో పాటుగా ఇతరులకి నేర్పించే దిశగా వెళ్లాలని కోరుకున్నారు. దీనివలన మహిళలకు చిరు ఉపాధి అయిన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మీ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ముందు వరసలో ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ బోర్డు మెంబర్ కటారి రేవతి రావు , లెన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్ వైద్యులు, రౌతు శివ పటేల్, రేండ్ల మధుసూదన్, బుస జగన్, కొప్పుల రాజమౌళి, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న...

**పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మేకల మల్లిబాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమం మరియు కళ్యాణం సందర్భంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కామేపల్లి పి ఏ సి ఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, కొణిదెల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపూడి నారాయణరావు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు మరియు పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన, పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్, ధరావత్ అనురాధ,శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బొగ్గారపు వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటేశ్వర్లు జక్కంపూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

**- ఎస్సీ సెల్ అధ్యక్షులు ఖండే పోషం**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 09 అక్షరం న్యూస్:** గత ప్రభుత్వం అయామ్ లో ఏళ్ల తరబడి ఎస్సీ కాలనీలు అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని దీనికి నిదర్శనమే సి ఆర్ ఆర్ నిధులు అని రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఖండే పోచం అన్నారు. ఆదివారం రామగిరి మండలంలోని రత్నపూర్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో 10 లక్షల సీసీ రోడ్డు, రామగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్డు లకు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు కి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న కి రామగిరి మండల పరిధి తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 /తల్లాడ (అక్షరం న్యూస్)**

తల్లాడ మండలం తెలగవరం గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ రాజా-రోజా దంపతుల కుమార్తె. ప్రణవి అన్నప్రాసన వేడుకలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారావు .శ్రీనివాసరావు, రాముడు, ఆర్ఎంపి వెంకటేశ్వరరావు, నాగునరసింహారావు,
కాళోజీ తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ఇన్చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సమావేశం.....



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

జిల్లా ఇన్చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సమావేశం.....ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు..

## వేసవిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో తాగునీరు, సాగునీరు, విద్యుత్ వంటి అంశాలపై జిల్లా ప్రజాప్రతినిధులతో చర్చలు....

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఈ సమావేశంలో చర్చ....సమావేశం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎమ్మెల్యేలు. కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సమావేశం...

**జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో
ప్రభుత్వ ఆదేశానుసారం
ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు నేడు (సోమవారం) స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు.

ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 12న వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి ....

**సమస్యల పరిష్కారానికి ప్రజలు కదిలి రావాలి...**
**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించి,**
**ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలి...**
**సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 9 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మహా ధర్నాకు సమస్యలతో బాధపడే ప్రజలందరూ కదిలి రావాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం సిపిఎం బ్రాహ్మణపల్లి శాఖ సమావేశం కొంగర సుధాకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీనమైన మున్సిపాలిటీ సమస్యలతో ప్రజలు విలయతాండవం చేస్తున్న ప్రభుత్వాలు అధికారులు సక్రంగా పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన అనేక పథకాలకు మున్సిపాలిటీ పరిధిలో పేదలు అనర్హులుగా ప్రకటించినది ఇది సరైనది కాదని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు పథకాన్ని వర్తింపజేయాలని ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. నియోజక కేంద్రం మరియు మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు నిర్మించి, వైరా లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు నివాస ప్రాంతాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు ఈగలతో ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారని అన్నారు. ఉన్న ఉపాధి కోల్పోయిన ప్రజలు ఇంటి పన్ను పేరుతో నిర్బంధంగా వడ్డీలతో వసూలు చేయటం ఇది రాష్ట్ర ప్రభుత్వాన్ని తగదని మున్సిపాలిటీ అధికారులు ఈ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఎం ప్రజల పక్షాన పోరాడుతుందని ప్రజలందరూ కూడా జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో శాఖ కార్యదర్శి పైడిపల్లి సాంబశివరావు, గుత్తా వాసు, చిట్టూరి నాగేశ్వరరావు, కళావతి తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి కాసాని పోరాటల స్మరణతో...
# ఎరుపెక్కిన సుజాత నగర్








**భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మార్చ్ 9/ అక్షరం న్యూస్ –**
సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభ సందర్భంగా కాసాని ఐలయ్య పోరాటాల నామస్మరణతో సుజాతనగర్ ఎరుపెక్కింది. వేలాదిమంది సిపిఎం కార్యకర్తలు ప్రజలు ఎర్రజెండాలు చేతబట్టి జోహార్ కామ్రేడ్ కాసాని అంటూ నినదించారు. సిపిఎం రాష్ట్ర నాయకుడైన కాసాని ఐలయ్య జనవరి 25వ తేదీన మరణించారు. సంస్మరణ సభ కార్యక్రమాన్ని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సుజాతనగర్ ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నుండి సుజాతనగర్ హై స్కూల్ వరకు భారీ ర్యాలీ ,రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. ఐలయ్య జీవించిన 75 సంవత్సరాలకు గుర్తుగా ఎర్ర చొక్కాలు ధరించిన 75 మంది యువ కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు. దారి పొడవునా జోహార్ కామ్రేడ్ కాసాని, వర్గ పోరాటాలు వర్ధిల్లాలి, కాసాని ఆశయాలు సాధిస్తాం, కూలిపోరాటాల యోధుడకు కన్నీటి నివాళి రైతాంగ ఉద్యమ నాయకుడికి జోహార్లు అంటూ నినదించారు. సుజాతనగర్ ప్రాంత అభివృద్ధి కోసం కామ్రేడ్ కాసాని ఐలయ్య చేసిన పోరాటాలు, తాను సర్పంచ్ గా ఉమ్మడి సుజాతనగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసిన పనులు, నీతివంతమైన ప్రజా పాలన అన్నింటిని సుజాతనగర్ ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఐలయ్య సంస్మరణ సభ ర్యాలీ జరిగిన దారి పొడవున ప్రజలు, సుజాతనగర్ వ్యాపారులు వారి ఇండ్లమందు దుకాణాల ముందు నిలబడి ఐలయ్యకు వినమ్రపూర్వకంగా నివాళులర్పించారు. ప్రజల మనిషిగా కూలీ ,భూమి పోరాటాలకు నాయకత్వం వహించిన కాసాని ఐలయ్య సిపిఎం నాయకత్వంలో తాను సాధించిన విజయాలను సంస్మరణ సభ సందర్భంగా మండల కేంద్ర ప్రజలు గుర్తు చేసుకున్నారు. సుజాతనగర్ అభివృద్ధి కోసం, ఏనుకూరు నుండి పాల్వంచ వరకు అనేక ఇండ్ల స్థలాల పోరాటాలకు సిపిఎం ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య నాయకత్వం వహించాడు. ఆ పోరాటాల సందర్భంగా ఇంటి స్థలాలు పొందిన పేదలు సిపిఎం పోరాటాన్ని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఐలయ్యను గుర్తు చేసుకున్నారు. దారి పొడవున కాసాని అయిలయ్య నిర్వహించిన పోరాటాల నామస్మరణతో సుజాతనగర్ వీధులు మార్మోగాయి. సంస్మరణ సభ సందర్భంగా నిర్వహించిన భారీ ప్రజా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వేపల గడ్డ నుంచి బహిరంగ సభ స్థలం వరకు వివిధ పోరాటాలలో ఐలయ్య పాల్గొన్న ఫోటోలతోటి ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు, హోర్డింగ్ లు సుజాతనగర్ మేజర్ పంచాయతీ తో పాటు వేపల గడ్డ వరకు ఎర్రజెండాలతోటి అలంకరించి సుజాత నగర్ ను పార్టీ శ్రేణులు ఎరుపెక్కించాయి. ప్రజా సమస్యలపై పోరాటాలతో ఎరుపెక్కిన ఉద్యమాల గడ్డగా సుజాతనగర్ పేరును నిలబెట్టడంలో సిపిఎం నాయకుడిగా ఐలయ్య కృషి ఎనలేనిది .సంస్కరణ సభ ర్యాలీ అగ్రభాగంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య కే బ్రహ్మచారి అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు వేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ జిల్లా కమిటీ సభ్యులకు ధర్మ కాసాని, భూక్య రమేష్ దొడ్డ రవి ముదిగొండ రాంబాబు చిరంజీవి ఐలయ్య కుటుంబ సభ్యులు లెనిన్ జ్యోతి పావని తదితరులు ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు.

**అమరవీరులు కాసాని ఐలయ్య కాసాని లక్ష్మి విగ్రహాలను ఆవిష్కరించిన తమ్మినేని.**



సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య మహిళా ఉద్యమ నేత సుజాతనగర్ మాజీ సర్పంచ్ కాసాని లక్ష్మి ఇద్దరు విగ్రహాలను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు అనంతరం కాసాని ఐలయ్య కాసాని లక్ష్మీ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి తమ్మినేని నివాళులర్పించారు విగ్రహాల దగ్గర ఏర్పాటుచేసిన సిపిఎం జెండాను సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆవిష్కరించారు పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం ఈ సందర్భంగా ఇద్దరు అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.

**ఉత్తమ ప్రజా నాయకుడు ఐలయ్య: ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు.**




అమరజీవి కాసాని ఐలయ్య ఉత్తమ కమ్యూనిస్టు ఉత్తమ ప్రజా నాయకుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కూనంనేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాసాని ఐలయ్య నిరంతరం కృషి చేశారని మాస్ లీడర్ గా ప్రజల తరఫున పోరాడే నిజమైన నాయకుడిగా కాసాని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. సిపిఎం సిపిఐ మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో కాసాని ఐలయ్య ఎప్పుడు రాజీ పడలేదని గుర్తు చేశారు వామపక్ష ఐక్యత కృషి చేశారని పేర్కొన్నారు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించడం కోసం తీవ్ర అనారోగ్యంతో ఉండి కూడా ఒకవైపు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కుతుంటే మరోవైపు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సిపిఐ గెలుపు కోసం వామపక్ష ఐక్యత కోసం సిపిఎం నాయకుడిగా కాసాని ఐలయ్య చేసిన కృషి మరవలేనితోని పేర్కొన్నారు మరణించడానికి ఒక్కరోజు ముందు వరకు కూడా సుజాతనగర్ పాత పంచాయతీలోని పరిస్థితి ఏడు పంచాయతీలు కార్పొరేషన్ లో కలపొద్దని ఉద్యమం చేస్తూ ప్రజల మధ్యలోనే గడిపాడని గుర్తు చేశారు శ్రామిక ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి కడవరకు అదే బాటలో పయనించిన ఆదర్శ నాయకుడిగా ఐలయ్య జీవితం నేటి కమ్యూనిస్టు కార్యకర్తలందరికీ ఆదర్శప్రాయంగా ఉంటుందని పేర్కొన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి షా బీర్ భాష మాట్లాడుతూ కాసాని ఐలయ్య పోరాట స్ఫూర్తితో సిపిఎం సిపిఐ కలిసి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించాలని వామపక్ష ఐక్యతను బలోపేతం చేయాలని అదే కాసాని అయిలయ్యకు నివాళి అని పేర్కొన్నారు .

**కాసాని పోరాట చరిత్రను చాటి చెప్పే ఫోటో ఎగ్జిబిషన్**
**ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత రాజారావు.**

అమరజీవి కాసాని ఐలయ్య సిపిఎం ప్రజా ఉద్యమంలో ప్రవేశించిన నాటి నుండి తాను మరణించినంతవరకు సుమారు 50 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో కాసాని ఐలయ్య కాసాని లక్ష్మి పాల్గొన్న పోరాటాలను వారి నాయకత్వంలో సాగిన ఉద్యమాలను నాటి పోరాటాల చరిత్రను గుర్తు చేసే విధంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాసాని పోరాటాల చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్ ను సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత కొత్తగూడెం కేంద్రంగా అమరజీవి కాసాని ఐలయ్యను నాయకుడిగా తీర్చిదిద్దటంలో కృషిచేసిన పి రాజారావు ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు యువకుడిగా ప్రజా ఉద్యమాల్లో ప్రవేశించిన కాసాని ఐలయ్య మరియు కాసాను లక్ష్మి దంపతులిద్దరూ ఒకే ఆశయం కోసం తుది శ్వాస వరకు పనిచేశారు 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో వారు చేసిన పోరాటాలు సాధించిన విజయాలు పడిన కష్టాలు నిర్బంధాలను తెలియచెప్పే విధంగా వెయ్యికి పైగా ఫోటోలతోటి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది కాసాని ఐలయ్యను లక్ష్మిని వారి పోరాటాలను ఫోటో ఎగ్జిబిషన్ ఆవిష్కరించింది.

**ఆదర్శ కమ్యూనిస్టు ఐలయ్య**

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని అమరజీవి కాసాని ఐలయ్య ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు. అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన సుజాతనగర్ గ్రామంలో జరిగింది ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉంటాడు అంటే కాసాని ఐలయ్యలాగా ఉంటాడని చెప్పుకోవచ్చు అని తమ్మినేని పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని ఐలయ్య అనేక రకాల ఆటుపోట్లను, నిర్బంధాలను ఎదుర్కొని ముందుకు సాగాడని పేర్కొన్నారు. నేడు దేశంలో మితవాద మతోన్మాద రాజకీయాలు ఆధిపత్యం లో ఉన్నాయని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచే యటంకోసం కోసం బిజెపి మతాన్ని పావులాగా వాడుకుంటుందని పేర్కొన్నారు. మతానికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే మతోన్మాద చర్యలకు మాత్రమే సిపిఎం వ్యతిరేకమని తమ్మినేని పేర్కొన్నారు. కాసాని ఐలయ్య ఆశయాలను సాధించటం అంటే సామ్యవాద సమాజాన్ని తీసుకురావడం కోసం బలమైన వర్గ పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాసాని ఐలయ్య జీవించినంత కాలం ప్రజల్లో కలిసిపోయారని అదే పద్ధతుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాసాని ఐలయ్య సిపిఎం నాయకుడిగా మాత్రమే కాక ప్రజల నాయకుడిగా ప్రజల నుండి గుర్తింపు పొందాడని తెలిపారు. నేడు కమ్యూనిస్టు ఉద్యమం అనేక ఆటంకాలు ఎదుర్కొంటుందని ఈ ఆటంకాలు అన్నిటిని అధికమించి ముందుకు పోయే అవకాశాలు వేగంగా వస్తున్నాయని వాటన్నింటినీ అందిపుచ్చుకొని సిపిఎం అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడిదారీ విధానాలు ,మతోన్మాద సిద్ధాంతం కలిసి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్నాయని ఫలితంగా ప్రజల మధ్య ఆర్థిక, సామాజిక అసమానతలు నానాటికి తీవ్రమవుతున్నాయని వీటన్నిటినీ ప్రతిఘటిస్తూ బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా కాసాని ఐలయ్య ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు యావత్తు కృషి చేయాలని తమ్మినేని పిలుపునిచ్చారు.

**కాసాని స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాలు చేస్తాం.**
**సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.**

అమరజీవి కాసాని ఐలయ్య పోరాటాల స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, ఆదివాసీలు, మహిళలు బలహీన వర్గాలపై దాడులు తీవ్రంగా సాగుతున్నాయని ఈ దాడులను ప్రతికటిస్తూ సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సిపిఎం అభ్యుదయ శక్తులన్నింటినీ ఐక్యం చేయడం కోసం కృషి చేస్తుందని జాన్ వెస్లీ తెలిపారు. కాసాని ఐలయ్య జీవితకాలం శ్రామిక వర్గం యొక్క అభ్యున్నతి కోసం, అట్టడుగు ప్రజల యొక్క అభివృద్ధి కోసం పనిచేశారని ఆయన బాటలోనే సిపిఎం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై గ్రామ గ్రామాన పోరాటాలను నిర్మించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పట్ల ,పేదల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో తరిస్తున్న బిజెపి విధానాలను అడ్డుకోవడంలో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ విఫలం చెందుతున్నాయని విమర్శించారు. బిజెపి విధానాలు ప్రజల మధ్య తెచ్చే చీలికలను ఎదుర్కోవటం కోసం సిపిఎం పార్టీ విశాలమైన ప్రజా ఐక్య పోరాటాలను నిర్మించడం కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ లు పరస్పరం బిజెపికి మీరు లొంగి పోయారంటే మీరు లొంగిపోయారంటూ నిందించుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రజలకు బిజెపి చేస్తున్న నష్టాన్ని ఎదుర్కోవటం లేదనిఅన్నారు. బిజెపి విధానాలతోటి కాంగ్రెస్,బిఆర్ యస్ రాజీ పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగం మీద, రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కుల మీద దాడి జరుగుతుంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని వెస్లీ విమర్శించారు. ప్రజల ఆహారపు అలవాట్ల పైన, వస్త్రధారణ పైన, భాష పైన బిజెపి తన ఆధిపత్య భావజాలాన్ని రుద్దటానికి ప్రయత్నం చేస్తుందని వీటన్నిటిని ప్రతిఘటిస్తూ ప్రజల నిజమైన సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. అట్టడుగు ప్రజల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించడం ద్వారా కాసాని ఐలయ్యకు నివాళులు అర్పించాలని పార్టీ శ్రేణులకు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

ప్రజల మనిషి ఐలయ్య సంస్మరణ సభలో వివిధ పార్టీల నేతల నివాళి సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ కాసాని ఐలయ్య ప్రజల మనిషి అని కొనియాడారు. నీతివంతమైన రాజకీయాలకు నిలువెత్తు సాక్ష్యంగా ఐలయ్య ఉన్నారని పేర్కొన్నారు సిపిఎం నాయకుడిగా సుజాతనగర్ అభివృద్ధి కోసం సర్పంచ్ గా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అన్నివేళలా అండగా నిలబడిన మాస్ లీడర్ ఐలయ్యాన్ని కొనియాడారు. సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం అనేక ఆటంకాలను నిర్బంధాలను లెక్కచేయకుండా పనిచేశారని పేర్కొన్నారు. కాసాని ఐలయ్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభ పార్టీ మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు చిన్ని, సుజాతనగర్ సొసైటీ అధ్యక్షులు మండే హనుమంతరావు, టీజేఏసీ నాయకులు మల్లెల రామనాథం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అవునూరి మధు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, డీసీఎంఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు యర్రశెట్టిముత్తయ్య, సుజాతనగర్ టిఆర్ఎస్ నాయకులు లావుడియా సత్యనారాయణ, సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు, కాంగ్రెస్ నాయకులు చింతలపూడి శేఖర్, టిఆర్ఎస్ నాయకులు బత్తుల వీరయ్య తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.










# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో వెయిటింగ్ హాల్స్ ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 9 / అక్షరం లీగల్ న్యూస్ ::**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి ఆదివారం నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్స్ ను ప్రారంభించారు. కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి, న్యాయ సేవలకు మరింత వృద్ధి కలిగించేందుకు ఈ హాల్స్ ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. కోర్టు పనులు పూర్తి అయ్యేంతవరకు కక్షిదారులకు, న్యాయవాదులకు విశ్రాంతి కోసం వీటిని ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా జస్టిస్ నందా సూరేపల్లి మాట్లాడుతూ, "న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం అని న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వ న్యాయసేవల సంస్థల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది అని న్యాయ సేవలను అందుబాటులోకి తేవడంలో, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆర్బిట్రేషన్, మీడియేషన్, కన్సిలియేషన్ కేంద్రాల ఏర్పాట్ల వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన వివాదాలను కోర్టు వెలుపల పరిష్కరించేందుకు ఈ విధానాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రజలు వీటిని ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయస్థానాల్లో కేసుల విచారణకు వచ్చే పౌరులు, న్యాయవాదులకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వెయిటింగ్ హాల్స్ నిర్మించారని, న్యాయ సేవల విస్తరణలో ఇదొక ముఖ్యమైన అభివృద్ధి కృషిగా భావించవచ్చని పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, భద్రాచలం జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, మణుగూరు జూనియర్ సివిల్ జడ్జి కె. సూరి రెడ్డి, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వంలోని న్యాయవాదుల బృందం హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని ఘనంగా సత్కరించారు. న్యాయ సేవల్లో మార్పులు తీసుకురావడం, మౌలిక సదుపాయాల పెంపు, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలను అందించడానికి తీసుకుంటున్న చర్యలను కొనియాడారు.




ఇందులో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, లీగల్ ఎయిడ్ సర్వీసెస్, పేద ప్రజలకు, మహిళలకు, అవసరమైనవారికి ఉచిత న్యాయ సహాయ కార్యక్రమాలపై చర్చించారు. న్యాయ సేవలు అందరికీ సమానంగా అందాలని, ప్రజలు తమ హక్కులను తెలుసుకుని వాటిని సాధించేందుకు న్యాయ పరమైన మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. అంతేకాక, జిల్లా న్యాయ శాఖ సిబ్బంది కూడా హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని సన్మానించి, న్యాయ వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులకు మద్దతుగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, జిల్లా న్యాయశాఖ సిబ్బంది అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్ , ,లగడపాటి సురేష్, మీనా కుమారి,ప్రమీల కృష్ణకుమారి,యాదా రమణ, మల్లికార్జున్, సత్యనారాయణ, ఎస్. రామకృష్ణ, సిద్ధార్థ, జిల్లా కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్,కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమి టీ చైర్ పర్సన్: మాజీ మున్సిపల్ చైర్మన్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన తోటవార్ పద్మ కుమారుడు తోట వార్ ధన్ రాజ్ వివాహవేడుకలుపట్టణ కేం ద్రంలోని ముత్యపురాఘవులుకళ్యాణమం డపంలో ఆదివారం ఘనంగా నిర్వహించా రుఈ వివాహవేడుకలకుమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాం రెడ్డిమాజీ ము న్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయ ణహాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్ర మంలోవీరితో పాటు మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి మాజీ జడ్పీటీ సీ సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీని వాస్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ బిక్కనూర్ గ్రామకాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకుడు సంజీవ రెడ్డి తదితరులున్నారు



# సంధ్యారాణి ఆధ్వర్యంలో స్టార్ మహిళ కార్యక్రమం



ముఖ్య అతిథిగా సింగర్ రచయిత లిమిట్టపల్లి సురేందర్...!

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ న్యూస్

రామ రాజ్యంలో రామగుండం స్టార్ మహిళ ప్రతి ఏటా తమ శక్తిని కనబరుస్తున్నారని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్టార్ మహిళ 2025 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగర్ రచయిత మిట్టపల్లి సురేందర్ పాల్గొని తన ఆట పాటలతో మహిళలందరిని ఉత్తేజ పరిచారు. ఈ యొక్క స్టార్ మహిళ కార్యక్రమంలో సుమారు 800 మంది మహిళలు, బాలికలు అత్యంత ఉత్సాహంతో పాల్గొని పాటల పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఆడి, పాడి ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్త్రీ శక్తి నిరుపమానం, అనిర్వచనీయం అని అన్నారు. మమతానురాగాల ప్రత్యక్ష దేవత మాతృమూర్తి అని తెలిపారు. స్త్రీ అంటే త్యాగం ,ప్రేరణ ,శక్తి స్వరూపం అని కొనియాడారు. మహిళల ఓపిక సముద్రమంత, బరువు బాధ్యతలు భూదేవంత అని ప్రతి మనిషి మెతుకులో, బతుకులో అన్నపూర్ణాదేవి రూపమై, బరువు బాధ్యతలు మోస్తున్న భూదేవి అయి విరజిల్లుతున్నది అని అన్నారు. వీరపత్నిగా వీరమాతగా జేజేలందుకొనే వీరనారీ శిరోమణి అని అన్నారు. విజ్ఞత పెరిగి నాగరికత నేర్చిన తరుణాన కూడా నేటికీ మహిళలపై దాడులు జరుగుతుండడం అత్యంత బాధాకరమైన విషయమని చెమ్మగిల్లారు. చట్టాలు మరింత కఠినం కావాలని మహిళ వైపు అసభ్యతగా చూడడానికే పురుష ప్రపంచం భయపడాలి అని అన్నారు. ఓ స్త్రీ అందుకే తలెత్తి పోరాడు అన్ని రంగాల్లో విజయాన్ని సాధించు అని పిలుపునిచ్చారు. నవభారత నిర్మాణంలో మహిళల పాత్ర



అపూర్వం అమోఘమని ప్రశంసించారు. ఆటల పోటీలలో స్టార్ మహిళ 2025 అవార్డును గెలుచుకొని పదివేల రూపాయల క్యాష్ ప్రైజ్ ( ఎన్.రమ్య ),5 వేల క్యాష్ ప్రైజ్ ( స్వప్న రెడ్డి ), 3వేల రూపాయల క్యాష్ ప్రైజ్ (డి.అనిత) పొందారు. ప్రతి ఏడాది తన ఊపిరి ఉన్నంతవరకు స్టార్ మహిళ కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు సంధ్య రాణి. అసలు సిసలైన స్టార్ మహిళ సంధ్యారాణి అని అక్కడికి వచ్చిన 800 మంది మహిళలు తనతో సెల్ఫీలు, ఫోటోలు దిగడం కొస మెరుపు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ భూమయ్య,మిట్టపల్లి సతీష్,తోట కుమారస్వామి, జక్కన భాలు,ప్రవీణ్,కండె సాగర్,కొలిపాక శంకర్,పద్మ,అపర్ణ,లత, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 09:

ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ అ బంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే రాష్ట్రంలో ఉద్యోగాలకు సంబందించిన నోటిఫికేషన్ను విడుదల చేయాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటనను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుంచు సురేందర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్, సింగపురం జగన్, మారపాక రవి, సురేష్, శాడ కుమార్, దర్శనాల రవి. అబ్బయ్య, నర్సింగరావు, రఘు, వంశీ, తాళ్లపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాభివృద్ధికి రూ.51,116 విరాళం



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 09 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి జాతర మహోత్సవంలో భాగంగా ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని అతి పురాతన ఆలయమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆలయ మూలవిరాట్ విగ్రహ జీర్ణోద్ధరణలో భాగంగా త్వరలో నూతన నవగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్టాపనకై ఆదివారం పనులను ప్రారంభించారు. తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆలయాన్ని సందర్శించగా ఆలయ పురాణ విశిష్టతను స్థానికులు వివరించడంతో స్పందించిన శ్రీనివాస్ రావు వెంటనే ఆలయాభివృద్ధికి తనవంతుగా 51,116/- రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. మాజీ ఎంపీపీ సుధగోని శారద- లక్ష్మీనారాయణ గౌడ్ నవగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షులు,గీకూరు మల్లయ్య , ముదిరాజ్ కులస్తులు గ్రామస్తులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మున్నూరు గోవిందరావు,మల్లాపూర్ వెంకట్ రెడ్డి, పోలు రాము,రమేష్ ,సుధగోని ఆంజనేయులు గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, దుర్గం మదునయ్య,పార్నంది దుర్గయ్య,జేజెల సంపత్,నాంపల్లి ఆంజనేయులు,రావుల శ్రీనివాస్ గౌడ్,రావుల శంకర్ గౌడ్, బినపల్లి రాజయ్య , కొలిపాక స్వామి,పార్నంది జలపతి,కొయ్యడ శ్రీనివాస్ ,రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్ ,సానగొండ సంపత్,సుదగోని పరశురాములు, బాణాల శ్రీకాంత్, దామ వెంకన్న,సానగొండ సంపత్,అలువాల కనక రాజేశం,కందుకూరి ఈశ్వర చారి,కొయ్యడ తిరుపతి,రావుల అరవింద్ గౌడ్, కందుకూరి హరికృష్ణ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం బొర్ర జ్ఞానేశ్వర్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ కార్పొరేషన్ పద్మశ్రీ హిల్స్ కాలనీవాసులు మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ర్యాలీ నిర్వహించారు. ఈ విషయం రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు తెలియడంతో వెంటనే సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో ఆయన మాట్లాడారు. కాలనీవాసులతో వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. దాంతో కాలనీవాసులు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

## అయోధ్యలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ : పరమ పవిత్రమైన కాశీయాత్రలో భాగంగా ఉత్తరప్రదేశ్ అయోధ్యలో మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మహిళలు మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలంతా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.



# ప్రజలకు సేవలందిస్తూ.. ప్రభుత్వానికి పేరు తేవాలి..

**భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి..**

**రెవెన్యూ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో మంత్రిని కలిసిన సంఘాల నేతలు..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే భూ భారతిని త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పని చేసేందుకు కొత్తగా 10,954 జీపీఓ, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు కలువడం జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షుడు రాంబాబు, కృష్ణ చైతన్య, పూర్వ వీఆర్వో, వీఆర్ఏ సంఘాల నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ సంఘాల నేతలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్టుగా చెప్పారు. ఉద్యోగుల వేతనాలను నెల మొదటి వారంలోనే ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ శాఖలను బలోపేతం కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కొత్తగా పోస్టుల మంజూరు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం కూడా లభించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్..రాఘవేందర్, పూర్వ వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.





# పద్మశ్రీ హిల్స్ లో మంచినీటి కోసం రెండవ రోజు ఆందోళన

**-ఆందోళనకారులకు సర్ది చెప్పిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ :**



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పద్మశ్రీ హిల్స్ లో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సత్వరమే పరిష్కరించాలని కాలనీవాసులు నిరసన బాట పట్టారు. ఈ మేరకు పద్మశ్రీ హిల్స్ వాసులు రెండో రోజు సన్ సిటీ ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఖాళీ బిందెలతో పలువురు మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే తమకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించారు. ఈ విషయమై వెంటనే ఆయన సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. సమస్య పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన ఆందోళనకారులకు హామీ ఇచ్చారు.

## ఖిలాషాపురం గ్రామ దేవతల ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా వీరస్వామి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి (అక్షరం న్యూస్) మార్చి09:**

మండలంలోని ఖిలాషా పురం గ్రామంలో త్వరలోనిర్వహించే దుర్గమ్మ, ఎల్లమ్మ పండుగల ఉత్సవ కమిటీని ఆదివారం ఎనుకున్నారు ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా జిట్టేవీరస్వామి యాదవ్,గౌరవ అధ్యక్షులు గా ముప్పిడిశ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులు గా దండుగులరాజు, కాయితాలకుమార్, జీడికంటిరాజు కుమార్, ప్రధాన కార్యదర్శి గజ్జి.వీరవజ్రయ్య,సహాయ కార్యదర్శి అంగిరేకుల. సారయ్యబండమీది.వెంకన్న కోశాధికారి తాదురి.సత్తయ్య, సలహా కమిటీ సభ్యులుగా నక్కశంకరయ్య,.భూషెట్టి. కుమార్, శివరాత్రికొమురయ్య దొంగమహిపాల్ రెడ్డి,కావటియాదగిరి, కాయితాలఉప్పలయ్య, కోడిధేటిసిద్దయ్య, బాల్నేరాజయ్య, కెంసారపువెంకటయ్య, రాపాకనాగరాజు, చెవ్వశ్రీనివాస్ (డీలర్)లను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



## భావనరుషి ట్రస్ట్ భవనంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మానవ సేవే మాధవ సేవ సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మానవ సేవే మాధవ సేవా సంస్థ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ సహకారంతో భావన ఋషి నగర్ ట్రస్ట్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత మాతకు చేసి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విశేష సేవలు అందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలకు శాలువాలతో సత్కరించారు. సేవాభారతి మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు. అంగన్వాడీ టీచర్లు%-% చిన్నారుల పోషణ, విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గాను గౌరవం, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు%-% గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ, వైద్య సహాయం చేస్తున్నందుకు సత్కారం, సేవాభారతి మహిళలు%-% నిరుపేద మహిళలకు, పిల్లలకు సహాయంగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సత్కరించబడిన మహిళలు, సమాజ సేవలో భాగం కావడాన్ని గర్వంగా భావిస్తున్నామని, మన కృషిని గుర్తించినందుకు చాలా సంతోషమని ఆనందం వ్యక్తం చేశారు. మహిళా శక్తిని ప్రోత్సహించేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని మానవ సేవే మాధవ సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిగారి యాదగిరి, రాపోలు సత్యయ్య, కొంపల్లి జగదీష్, రమేష్ రెడ్డి దొంత రాజు, గోంత్యాల శ్రీనివాస్, సామల యాదయ్య, సిద్దిరాల రాజ్ కుమార్, హేమలత, మీనాక్షి, ఐ.లక్ష్మి, చంద్రకళ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్స్ డెకరేషన్స్... పెళ్లి ఖర్చులు తడిసి మోపెడు...

**లక్షలు వసూలు చేస్తున్న ఫంక్షన్ హాల్స్.. డెకరేషన్స్... కొత్తవారికి అవకాశాలు లేకుండా మాఫియాగా మారిన వైనం!!**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్,.**

ఆడపిల్లల పెళ్ల ఖర్చు ఇవ్వాలా తడిసి మోపెడవుతుంది. అసలే కట్ నం ఆపై వస్తువులు ఇతర పెట్టబోతాలు విరిసి పెళ్లి అంటే ఇల్లు ఒళ్ళు ఊడ్చు పే ట్టుకోవడం గా మారింది . ఈ పెళ్లి తంతును ఆసరాగా చేసుకుని.. పెళ్లికి అవసరమే సామాగ్రి సమకూర్చేవారు మాఫియాగామారి ప్రజల రక్తం పీలుస్తున్నారు. ఆడపిల్లల పెళ్లి కోరికల బలహీనతలను ఆసరాగా చేసుకుని లక్షల సంపాదిస్తూ కోట్లకు పడగెత్తుతున్నారు. ప్రభుత్వ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సాధారణ మధ్యతరగతి ప్రజలు మంచి ఫంక్షన్ హాల్ లో పెళ్లి చేసుకోవడం అంటే అప్పుల పాలు కావాల్సిందే.. ఈ ఫంక్షన్ హాల్స్ ఖర్చు దాదాపు లక్ష రూపాయల పైనే ఉంటుంది. కేవలం హాలు కోసమే ఇంత తీసుకుంటూ నాలుగు గంటలు ఐదు గంటలు ఏసి పెడతామని మిగతా గంటల్లో గంటకు 5000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని ఫంక్షన్ హాల్ లో డీజిల్ పోసుకోవాలి అని నిబంధన పెడుతున్నారు. ముందుగా ఎక్కువ రేట్ చెప్పి కొంత తక్కువ చేస్తున్నారు. అసలు ఎంత రేటు ఉంటుందనే విషయం ఎవరికీ తెలియదు. కొందరు మధ్యవర్తులు ఫంక్షన్ హాల్ నిర్వాహకులతో మాట్లాడుతూ తమకు తెలిసిన వారు వస్తున్నారు.. వారికి ఎక్కువ రేటు చెప్పి కొంచెం తక్కువ చేసినట్టు చెయ్యి అని కూడా చెప్పి మోసగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఫంక్షన్ హాల్స్ కు అనుబంధంగా ఉండే డెకరేషన్స్ సంబంధిత వ్యక్తులే చేస్తారని వారికే ఆర్డర్ ఇవ్వాలని ఫంక్షన్ హాల్ యజమానులు నిబంధనలు పెడుతూ షరతులు విధిస్తున్నారు. ఈ డెకరేషన్ ఖర్చు కూడా వేల రూపాయల నుంచి లక్షల రూపాయలకు వెళుతుంది. ఈ డెకరేషన్ వాళ్ళ నుంచి కూడా ఫంక్షన్ హాల్ వాళ్లు కమిషన్ తీసుకుంటున్నారు. దాంతో తక్కువ రేటుకు తెలిసిన వారి దగ్గర డెకరేషన్ చేసుకోవాలంటే అవకాశం లేకుండా పోతుంది. జబర్దస్తీ గా డెకరేషన్ చేసుకోవాలని మినిమం 50 వేలకు తక్కువ ఉండదని ముందే చెప్తున్నారు. తమకు కావాల్సిన డెకరేషన్ ఇవ్వాలని అడుగుతే అది తమ వద్ద లేదని తాము దగ్గర ఉన్నది వేసుకోవాలని నిబంధనలు విధిస్తున్నారు. లేకపోతే ఆ హాల్లో ఇతరులు ఎవరు డెకరేషన్ చేయకుండా అడ్డుకుంటున్నారు. జబర్దస్త్ చేసి దాడులకు తెగబడుతున్నారు. డెకరేషన్ చేసే కొద్దిమంది మాఫియా కొత్త నిరుద్యోగులకు అవకాశం లేకుండా కొన్ని ఫంక్షన్ హాల్స్ ను ముందే బుక్ చేసుకుంటున్నారు. వారికి సంవత్సరానికి ఇంత ముట్ట చెబుతామని చెబుతూ, లీజుకు తీసుకుంటున్నారు. ఒక్కొక్కరు ఐదు ఆరు ఫంక్షన్ హాలు లీజుకు తీసుకున్న నడిపిస్తున్నారు. వారు ఎంత చెబితే అంత... మధ్యతరగతి పేదవారు డబ్బు లేని వారు ఈ ఫంక్షన్ హాల్లో పెళ్లి చేసుకోవాలంటే డెకరేషన్ ఖర్చు లక్షల్లో చేరుతుంది. ప్రభుత్వ అధికారులు ఈ విషయంలో తగిన జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ డెకరేషన్ చేసేవారు కనీసం బిల్లులు కూడా ఇవ్వడం లేదు. జీఎస్టీ లాంటివి కట్టడం లేదు. కొన్ని ఫంక్షన్ హాల్స్ కు సరైన పార్కింగ్ ఉండడం లేదు గాలి వెళ్తురు రాకుండా ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నారు సరైన అగ్నిమాపక భద్రతా చర్యలు కూడా తీసుకోవడం లేదు. ఈ ఫంక్షన్ హాల్స్ లో క్యాటరింగ్ కూడా పెద్ద దోపిడీగా మారింది. తమ వద్దనే క్యాటరింగ్ ఆర్డర్ ఇవ్వాలని కూడా కొన్ని ఫంక్షన్ హాల్స్ బ్యాంకెట్ హాల్స్ వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫుడ్ ఆర్డర్ లో ఎక్కువ రేట్లు వేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ప్లేటు భోజనానికి రెండు వందల నుంచి 500 వరకు చార్జి చేస్తూ సామాన్య ప్రజల జేబులు కొల్లగొడుతున్నారు. డబ్బున్న వారు ఎంతైనా పెట్టగలిగే అవకాశం ఉన్నప్పటికీ లేని వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. కొన్ని ఫంక్షన్ హాల్స్ లో మెయింటెనెన్స్ ఖర్చులు కూలర్ ఖర్చులు కరెంటు బిల్లులు అదనంగా తీసుకుంటున్నారు. కొన్ని బ్యాంక్ ఎట్ హాల్స్ లో యూనిట్కు 30 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు. రామగుండం శాసనసభ్యులు ప్రభుత్వ అధికారులు ఒక నిర్ణీత ధరలను కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.





# కొలిక్కి వచ్చిన శివాయిగూడెం కొత్త కాలనీ ఇళ్ల స్థలాల సమస్య ...



**పరిష్కారానికి చొరవ చూపిన ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఖమ్మం ఏసిపి రమణమూర్తి**

**పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం .. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుల శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు అన్నారు. ఆదివారం శివాయిగూడెం ఇళ్ల స్థల సమస్య పైన ఖమ్మం ఆర్టీవో కార్యాలయంలో జాయింట్ చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో గత కొంతకాలంగా సాగుతున్న శివాయిగూడెం కొత్త కాలనీ ఇళ్ల స్థలాల సమస్య ఒక కొలిక్కి చేరుకుంది. రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం వద్ద అనేకమంది పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. అట్టి స్థలాల్లో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి ఇండ్ల పథకం కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ వాళ్లకి ఎటువంటి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ నుండి సాయం అందలేదు. అట్టి ప్లాట్లను నిర్మాణం చేపట్టలేదని కారణం చెబుతూ ప్లాట్ల బై బ్యాక్ చేపడుతున్నట్టు గతంలో స్థానిక ఎంఆర్ఓ తెలియజేశారు. అప్పటినుండి దానికి వ్యతిరేకంగా పలుదపాలుగా ఇండ్ల స్థలాల సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించారు. ఆదివారం నాడు పట్టాలు కలిగిన ప్రతి ఒక్కరు తమ ప్లాట్లను దగ్గించుకోవడం కోసం కదలిరవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనాలు హాజరయ్యారు. కాలనీలో పేదలను ప్లాట్ల మీదకు రానివ్వకుండా భారీ పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి ఘర్షణలు జరగకుండా ఉండాలని సిపిఎం ప్రతినిధి బృందాన్ని ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏసీపి రమణమూర్తి లు సమస్య పరిష్కారానికి చొరవ చేసి చర్చలు జరిపారు. అధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం జరిపిన చర్చలు సఫలం చెందాయి. ఒరిజినల్ పట్టాలు కలిగిన పేదలు మరొకసారి ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం ఇస్తున్నట్టు అధికారులు తెలియజేశారు. అలాగే ఇప్పటికే నివాసం ఉంటున్న ఇండ్ల జోలికి వెళ్ళమని హామీని ఇచ్చారు. వారికి అవసరమైన కరెంటు మీటర్లు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని రఘునాథపాలెం ఎమ్మార్వో కి తెలియజేశారు. ఈ చర్చల్లో ఖమ్మం ఆర్డీవో, ఏసిపి, రఘునాథపాలెం ఎమ్మార్వో లూథర్ విల్సన్, రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా సాహెబ్, ఎం ఏ జబ్బర్, ఖమ్మం నగర నాయకులు షేక్ నాగులు మీరా, షేక్ సైదులు, రఘునాథపాలెం మండల నాయకులు కూచిపూడి నరేష్, గుగులోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి పర్యటనను

# జయప్రదం చేయాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మార్చి 09:**



స్టేషన్ ఘనపూర్ లో ఈ నెల 16న సిఎం రేవంత్ రెడ్డి రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం శివునిపల్లి సమీపంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని, సిఎం పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. సిఎం సభను విజయవంతం చేయడానికి జన సమీకరణలో భాగంగా మండలంలోని వెల్ది, ఆశ్వరావుపల్లి, జాఫరగూడెం, యాపలగడ్డ, కుసుంబాయి, మండలిబండ తండా గ్రామాలలో ఆదివారం జరిగిన సన్నాహక సమావేశాలలో జగదీష్ చందర్ రెడ్డితో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు పాల్గొని మాట్లాడారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సిఎం సభకు మండలం నుండి సుమారు 15 వేల మంది హాజరయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మేకల నరేందర్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బొనాసి క్రాంతికుమార్, కావటి భాస్కర్, లోనే శ్రావణ్ కుమార్. నీలం యువరాజ్, అశోక్, కావ టిరవియాదవ్, చెంచు రమేష్ , విక్రమ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామను సర్వాయి పాపన్న జిల్లాగా గెజిట్ విడుదల చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 09:**

జనగామ కలెక్టరేట్ వద్ద ఈ నెల 21న నిర్వహించే జనగామకు సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేసేందుకు చేపట్టనున్న దీక్ష కోసం మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సన్నాహక సమావేశానికి మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారయణ గౌడ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన వాగ్దానం మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, అందు కోసం వెంటనే ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తు కలెక్టరేట్ వద్ద ఈనెల 21న నిర్వహించ తలపెట్టిన దీక్ష కోసం సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి నాయకులు బత్తిని మురహరి గౌడ్, కొప్పుల రవిందర్, బండి కుమార్, యాకస్వామి, రంగు రాజు, తాళ్లపల్లిరవి, కోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు శ్యాంసుందర్ కుటుంబానికి కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం**

ప్రముఖ ఫోటోగ్రాఫర్ వివిధ పత్రికల ఫోటో విలేఖరిగూడూరు శ్యాంసుందర్ భార్య గూడూరి సుశీల దేవి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషాద ఘటన తరువాత, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆలోచించి కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్ కి తెలియజేశారు.కందుల సాగర్ వెంటనే స్పందించి, తనవంతు సహాయం అందించాలని నిర్ణయించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడానికి, కందుల సాగర్ 5000 రూపాయల చెక్‌ను అందించారు. ఈ చర్యతో ఆయన తన అనుబంధిత సామాజిక బాధ్యతను మరింత పటిష్టం చేసారు.లికందుల సంధ్యారాణిలి మాట్లాడుతూ, “కందుల సాగర్ తన వ్యక్తిగత షెడ్యూల్‌ను మార్చుకొని కరీంనగర్ నుండి వచ్చినారు. ఆయన సహాయం నిజంగా అర్థవంతంగా ఉండింది. ఆయన అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి గొప్ప ఉపకారంగా నిలుస్తుంది అని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ విధంగా, కందుల సాగర్ తన ఉదారతతో మరియు తక్షణ స్పందనతో ప్రజల హృదయాలలో మరింత స్థానం సంపాదించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల్ “అధ్యక్షులు కోడూరి రమేష్ ,గుండబోయిన భూమయ్య ట్రస్ట్ సభ్యులు, బండారి అమర్, అవునూరి సురేష్, ఎర్రోజు సాయి కృష్ణ, శనిగరపు సతీష్, ప్రేములు పవన్ లు పాల్గొన్నారు.

## మొరుమూరు ఎల్లంపల్లి మట్టి కుప్పలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

మురుమూరు గ్రామ సమీపంలో స్టాక్ గా పోసిన మట్టి కుప్పలను అక్రమంగా తరలిస్తున్నారన్న వార్తను తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి శనివారం అక్కడికి చేరుకొని దానిని పరిశీలించాడు అక్రమంగా తరలిస్తున్న లారీ డ్రైవర్లను పర్మిషన్లు చూపించాల్సిందిగా కోరగా వారు కేవలం కలెక్టర్ ఇన్స్ట్రక్షన్స్ పేరుతో ఇచ్చిన పేపర్ను మాత్రమే చూపించారని వే బిల్ లేకుండా ఆర్డర్ లేకుండా అక్కడ గవర్నమెంట్ కు సంబంధించిన అధికారి లేకుండా 1,50,000 మెట్రిక్ టన్నుల మట్టిని మైనింగ్ అధికారుల అనుమతులు మరియు కలెక్టర్ ఆర్డర్స్ లేకుండా తరలిస్తున్నారని వెంటనే దీనిపై అధికారులు స్పందించి మట్టి యొక్క క్వాంటిటీ మరియు దాని యొక్క పూర్తిస్థాయి పరిమితులు అనుమతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా ప్రభుత్వ ప్రజల ఆస్తులు కాపాడాలని ఈ సందర్భంగా వారు కోరారు అలాగే సోమవారం రోజున అధికారులను కలిసి ఈ విషయం ఒక కొలిక్కి వచ్చేలా కోరుతామన్నారు

## శ్రీ పూజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆధ్వర్యంలో నర్సులకు , ఆయాలకు మెమొంటోలు శాలువాలతో సన్మానం .



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో శ్రీ పూజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా ఉమెన్స్ డే వేడుకలు జరిగాయి . హాస్పిటల్ మేనేజ్మెంట్ మరియు డాక్టర్ చిర్రా బాబురావు దంపతులు హాస్పటల్ మహిళా స్టాఫ్ కి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం కేక్ కట్ చేసి నర్సులకు , ఆయాలకు మెమొంటోలు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సత్యవతి , రాధా , సరూప , అలివేలు , అఫ్రోజా , సంధ్య , నాగరాణి , జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు .

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి09:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తామని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న హెచ్చరించారు. ఆదివారం మండలంలోని బానాజీ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆది సాయన్న ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంస్థగతంగా పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని అయన చెప్పడం జరిగింది. కార్మికులకు,కర్షకులకు ఏ కష్టం వచ్చినా సిపిఐ పార్టీ వారికి వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. అదేవిధంగా యాసంగి సీజన్ లో వరి పంట వేసిన రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో రైతులకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం పట్ల అయన మండిపడ్డారు.అధికారు లు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. పొగాకు రైతుకు పండించిన పంటకు సరైన ధర లేక దళారుల వల్ల పొగాకు రైతులు నష్టపోతు న్నారని అయన వాపోయారు. పొగాకు రైతులకు మద్దతు ధర అందేలా అధికారులు చర్యలు తీసుకోని రైతులు నష్టపోకుండా చూడాలని అయన కోరడం జరిగింది.అనంతరం బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా సిపిఐ పార్టీ కార్యదర్శిగా ముప్పిడి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఉడుగుల జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, శాడ ఎల్లయ్య,శాడ పార్వతమ్మ,కుమార స్వామి, నర్సయ్య,వెంకన్న, ఎల్లయ్య,చాట్ల లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొ న్నారు

## వృద్ధాశ్రమానికి 100 కిలోల బియ్యం వితరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు శ్రీ సానా రామకృష్ణారెడ్డి సందర్శించి వృద్ధులకు ఒక క్వింటాలు బియ్యం మరియు గోశాలకు ఒక ట్రాక్టర్ ఎండు గడ్డిని అందజేశారు. ఆదివార జరిగిన సమావేశంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమ అధ్యక్షులు పిటి స్వామి మాట్లాడుతూ సానా రామకృష్ణారెడ్డి దాతృత్వాన్ని గురించి ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమ డైరెక్టర్లు గంటా సత్తయ్య మరియు సత్యనారాయణ వారితోపాటు లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

### యశోద ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 09:** స్నేహితుడి పెళ్లి బరాత్ కు వెళ్లిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం..జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం శ్రీమన్నారయణపురం గ్రామానికి చెందిన చిన్నం రవి-సునీత దంపతులకు కుమారుడు శ్రీనాథ్(21), కూతురు శిరీష ఉన్నారు. శ్రీనాథ్ డిగ్రీ మెదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 6వ తేదిన గ్రామంలో స్నేహితుడి పెళ్లి బరాత్లో పాల్గొనేందుకు స్నేహితులతో కలిసి మోటారు సైకిల్ పై వెళు న్న క్రమంలో ఎదురుగా వస్తున్న మరో బైకు ఢీ-కుంది. ఘటనలో శ్రీనాథ్ తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న శ్రీనాద్ ఆదివారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులుధృవీకరించారు. బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవదానంపై అక్కడి వైద్యులు శ్రీనాథ్ తల్లిదండ్రులకు వివరించగా, పుట్టెడు దుఖంతో ఉన్నప్పటికి పెద్ద మనస్సుతో అవయవ దానానికి అంగీకరించడంతో అవయవాలను సేకరించారు.శ్రీనాద్ మ రణించిన మరి కొందరి జీవితాల్లో వెలుగులు నింపనుండడం వల్ల తల్లిదండ్రులను పలువురు అభినంచారు

## పాల్వంచలో స్పైసీ రెస్టారెంట్

# ప్రారంభోత్సవంలో పాల్గొన్న..

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9( అక్షరంన్యూస్)**

పాల్వంచ పట్టణంలో పాపోలు నాగేశ్వరరావు (స్పైసీ నాగేశ్వరరావు) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్పైసీ రెస్టారెంట్ ను ఆదివారం ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిర్వాహకులు సరసమైన ధరలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్పైసీ రెస్టారెంట్ గతంలో మంచి పేరుతొ వుందని, మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలనీ ఆకాంక్షిస్తూ, కొత్వాల స్పైసీ నాగేశ్వరరావు ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి పంచాక్షరయ్య, పాల్వంచ మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, నాదెండ్ల రంగయ్య, దొప్పలపూడి సురేష్ బాబు, సునీల్ రెడ్డి, గడ్డం రాంబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల బాగోగుల కోసం నిరంతర శ్రామికుడు కాసాని..


### - రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి కాసాని అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ లో ప్రజానాయకుడు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సంస్మరణ సభనులి ఆదివారం నిర్వహించారు. ఈ సభలో కొత్వాల మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న అయిలయ్య అమరజీవి అని అన్నారు. తానూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎల్లప్పుడూ పోరాటాలు చేసి ఆయన అమరుడు అయ్యాడని కొత్వాల అన్నారు. సందర్భంగా కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కాసాని చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), పాల్వంచ మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ కుమారుడు బలరాంకు కృష్ణాజిల్లా తిరువూరు మండలం వామకుంట్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీతో నిశ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, వైరా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మనవు మార్కెట్ కలసి ప్రజల్ని పీడిస్తున్నాయి..

### ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న.. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రవన్న వర్ధతి సభలో వక్తలు..

**మ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

దేశంలో ప్రజల్ని మనవు మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడి గురి చేస్తున్నాయని ఈ దోపిడి పీడనల కు వ్యతిరేకంగా అశేషప్రజానికం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు. అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు. సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద, అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు. రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని ఆయన అన్నారు. మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు. మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్య లు అధ్యక్షత వహించగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమా, గోకినపల్లి వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ, నాయకులు ముద్ద బిక్షం రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించారు. సభ ప్రారంభానికి ముందు వందలాదిమంది పార్టీ కార్యకర్తలు. పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ మీదిగా ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఎన్ ఎస్ టి రోడ్డు మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి రవన్న ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళాకారుల ఆటపాట సబిక్కులను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు, సివైపుల్లయ్య జి రామయ్య, మనోహర్ రాజు, కల్పన, ఆవుల అశోక్,బ%శీ%దెల. వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు, ఝాన్సీ శిరోమణి మంగతాయి, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా, కే శ్రీను, ఆజాద్, గంట శ్రీను, లలిత, శోభ, వెంకటేష్, రాకేష్, కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## సంఘం అభివృద్ధి చేసి చూపిస్తా

## నూతన అధ్యక్షుడు గోలి చంద్రమౌళి



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 09(అక్షరం న్యూస్)**

ఓదెల మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా గోలి చంద్రమౌళి గెలుపొందిన సందర్భంగా సంఘాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండల కేంద్రంలో రెండు సంవత్సరాల ఒకసారి జరిగే ఎన్నికలు శ్రీ మల్లికార్జున మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించినారు ఎన్నికలలో గ్రామానికి చెందిన రాపల్లి రాజయ్య, గోలి చంద్రమౌళి ఇద్దరు అధ్యక్ష పదవికి పోటీ చేయగా మొత్తం ఓట్లు 142 పోల్ కాగా రాపెల్లి రాజయ్యకు 69 ఓట్లు రాగా, గోలు చంద్రమౌళి కి 72 ఓట్లు పోల్ అయినాయి ఒక ఓటు చల్లనిధిగా పరిగణించినారు 3 ఓట్ల తేడాతో గోలి చంద్రమౌళి గెలుపొందినారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని శాలువాతో ఘనంగా సన్మానించి సీట్లు పంపిణీ చేసినారు అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ నా మీద అభిమానంతో నాకు ఓట్లు వేసి గెలిపించినందుకు సంఘ సభ్యులకు మున్నూరు కాపు సంఘానికి ఎల్లవేళలా నా వంతు కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తూ సంఘాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు రాపల్లి రాజయ్య, ఆసంశెట్టి లక్ష్మణ్ ,బీరం రవి, బొల్లం శంకర్ , తోట వెంకటేష్, బీరం బుచ్చయ్య, దాసరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సమావేశం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

ఈ నెల 12నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆదివారం సమావేశమైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి....ఈ భేటీలో అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు కావాల్సిన అభివృద్ధి, సంక్షేమ అంశాలపై చర్చించారు .

## ఖమ్మంలో మెడికల్ మాఫియా ఆగడాలు, అక్రమ అబార్షన్స్ లను అరికట్టాలి..

### బి.యస్.పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు,





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మంలో జరుగుతున్నటువంటి ప్రైవేట్ మెడికల్ మాఫియా ఆగడాలు అరికట్టాలి అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో లిఅఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణా రావు మాట్లాడుతూ నగరంలో అక్రమ అబార్షన్స్ దారుణంగా జరుగుతున్నాయి. కడుపులోనే శిశు బాలికలను హత్య చేస్తున్నారని, ఈ రకమైన చర్యలకు పాల్పడుతున్నటువంటి వారిపై అన్ని రకాల ప్రజా సంఘాలు, అన్ని పార్టీలు కలిసి ఐక్యంగా ఉద్యమించి అక్రమ అబార్షన్స్ ను అరికట్టడానికి కృషి చేయాలని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు పేద ప్రజలు వివిధ రకాల ఆరోగ్య సమస్యల మీద వస్తే ఆసుపత్రి యాజమాన్యాలు అవసరం లేకపోయినా అడ్డగోలుగా రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఉన్న రేట్లకు పది రేట్లు అదనంగా బిల్లు వసూలు చేయడం, అమాయక రోగుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. వైద్య వృత్తితో సంబంధం లేనటువంటి కొంతమంది వ్యక్తులు కొన్ని మేనేజ్మెంట్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసి అమాయక రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మల్టీ స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీల పేర్లతో కొన్ని ప్రవేట్ ఆసుపత్రులు లక్షలలో బిల్లులు వసూలు చేస్తున్నారు. కావున ఇటువంటి వారిపై తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి మెడికల్ మాఫియా కు పాల్పడుతున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు బి.బద్రు నాయక్,రవిచంద్ర చౌహన్, కిషన్ నాయక్, బహుజన్ కమ్యూనిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు కె రాంబాబు, వీరనారిమనుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి,ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, పీపుల్స్ జేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, పసుపులేటి నాసరయ్య, కొట్టే సుధాకర్,టి.జె.యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్, ఎం.సురేష్, పెళ్లూరి విజయ్ కుమార్, అంతోని.సురేష్ దక్కలి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపొంగు విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు కర్రీ కృష్ణ, నాయకులు బుర్ర ఉపేందర్, దారెల్లి రమేష్,మట్టే నాగేశ్వరరావు,గంధం వంశీ, నరసింహారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో పిఠాపురం మధిర అసెంబ్లీ జనసేన పార్టీ పోస్టర్ ఆవిష్కరణ..

### సామినేని ఉదయభాను చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (అక్షరంన్యూస్)**



చలో పిఠాపురం మధిర అసెంబ్లీ జనసేన పార్టీ పోస్టర్ ఆవిష్కరణకార్యక్రమాన్ని సామినేని ఉదయభాను చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. మధిర జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరు డేవిడ్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు సానుభూతిపరులు పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ సభకు వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగిందిలి .లిఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర, ఎర్రుపాలెం మండల కోఆర్డినేటర్ మిర్యాల నాగేశ్వరావు గారు, మధిర మండల నాయకులు పగడాల పవన్, చింతకాని మండల నాయకులు ఎస్కే హమీద్,బోనకల్ మండల నాయకులు ఎస్కే సుభాని, రాజశేఖర్,సంఘపు నరేంద్ర, మోషే,

# పద్మశ్రీ హిల్స్ కాలనీవాసులకు మద్దతుగా నిలిచిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ సన్ సిటీ పద్మశ్రీ హిల్స్ స్థానికుల విజ్ఞప్తి మేరకు దీక్ష చేపట్టిన కాలనీవాసులకు మద్దతుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఈ సమస్యపై కాలనీవాసులు ప్రభుత్వానికి అనేక మార్లు వినతి పత్రాలు అందజేసినా ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తాగునీరు కోసం వారు కంటనీరు కారుస్తున్నా కనికరం లేకుండా చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సమస్య పరిష్కారంలో విఫలమయ్యారన్నారు. గొప్పలు చెప్పుకోవడం కాకుండా పని మీద దృష్టి సాధించాలని, స్వార్థం కోసం పార్టీలు మారుతూ ప్రజలు పట్టించుకోకపోతే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.పది సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వారం రోజుల్లో ఈ యొక్క సమస్యకు పరిష్కారం రాకపోతే సహించేది లేదని ఎంత దూరమైనా వెళ్తామని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల సాక్షిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, నీరుడు శేఖర్ ముదిరాజ్, నరేష్, గోపి, నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, భువనేశ్వరి, పవన్, సాయి రాజు, లంకల సాయిరెడ్డి, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ట్రోఫీలో బహుమతులు ప్రదానం చేసిన కార్తీక్ రెడ్డి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కేసీఆర్ ట్రోఫీ చేపట్టడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆద్వర్యంలో రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పెద్ద మంగళారంలో గల హాట్ స్పాట్ క్రికెట్ గ్రౌండ్ లో కేసీఆర్ ట్రోఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మార్చి 1 వ తేదీన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టిన రోజున ఫైనల్ ఆట ఆడడం జరిగిందన్నారు. భవిష్యత్తులో యువతకు, మహిళలకు అన్నిరకాల క్రీడా రంగాలలో ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి ట్రోఫీలను జరుపడానికి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ క్రికెట్ ట్రోఫీలో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఆల్ఫా 11 టీం శ్రీకాంత్ కు రూ.75 వేలు, రెండవ స్థానం రూ.50 వేలు, ఆరోలియా అవేంజర్స్ టీం అజయ్ కి, జై హనుమాన్ 11 టీంకి మూడవ స్థానం రూ.25 వేలు, రమేష్ తో పాటు సిరీస్ ప్రథమ ఆటగానిగా దీపక్ సింగ్, బ్యాట్స్ మ్యాన్ గా రమేష్ సింగ్ సాధించారని అట్లాగే ఆల్ఫా 11 టీం వారిలో బెస్ట్ బౌలర్ మనోజ్ కాగా, బెస్ట్ ఫీల్డర్ రఘులకు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, రామసుబ్బా రెడ్డి, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, శ్రీనాథ్, భానుచందర్, సుమనళిని, కందాడ ప్రవీణ్, కృపాకర్, మహేందర్, రమణ మూర్తి, హుసేన్, తిరుపతి, సాగర్, మోనిష్, బిందు, అనుషా, అన్షు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకరకాయ పేరు చెప్పగానే చాలామంది విసుక్కుంటారు



చేదుగా ఉండడం వల్ల వాటిని తినేందుకు ఇష్టపడరు.కానీ ఇందులో శరీరానికి కావాల్సిన చాలా రకాల పోషక విలువలు లభిస్తాయి. కాబట్టి వాటిని తినడం వల్ల శరీరానికి కాపర్, విటమిన్ బి, ఆమ్లాలు, అసంతృప్తి కొవ్వులు లభిస్తాయి. ముఖ్యంగా కాకరకాయలను చలికాలంలో ఆహారంలో ఎక్కువగా వినియోగిస్తే వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ వైరల్, యాంటీ బయోటెక్ గుణాలు అంటువ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడేందుకు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి చలికాలంలో ఎక్కువగా ఆహారంలో కాకరకాయలు వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కాకరకాయ ప్రయోజనాలు:**

1. వాతావరణంలో మార్పుల కారణంగా శరీరంలో కూడా మార్పులు సంభవించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా మధుమేహంతో బాధపడుతున్న వారికి వాతావరణంలో తేమ కారణంగా షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఈ సీజన్ లో వీరు తప్పకుండా శరీరంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. షుగర్ లెవెల్స్ నియంత్రించుకోవడానికి కాకరతో తయారుచేసిన రసాన్ని తీసుకోవాలి. ఇలా చలికాలంలో క్రమం తప్పకుండా ఈ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలోని చక్కెర పరిమాణాలు సులభంగా తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలోని ఐరన్ లోపం కూడా దూరమవుతుంది. 2. వివిధ ఆహార పలవాట్ల వల్ల చాలామందిలో చెడు కొలస్ట్రాల్ విచ్చలవిడిగా పెరిగిపోతోంది. దీని కారణంగా ఊబకాయం జీర్ణక్రియ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంకొందరిలో కాలేయం కూడా దెబ్బతింటోంది.

# వెదురుగట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోచ్ఛవాళ్లకి ఎమ్మెల్యే కి ఆహ్వానం



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 09 (అక్షరం న్యూస్)**
చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం ని వెదురుగట్ట వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేని శాలువతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదలు అందించినారు. తప్పకుండా వెదురుగట్ట స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వస్తానని మాట ఇచ్చి, పులిగుట్ట రామస్వామి పులిగుట్ట వద్ద హైమాస్ లైట్ అవసరం ఉందని అడగగానే వారు వెంటనే 150000 రూపాయలు విలువైన హైమస్ లైట్స్ సాంక్షన్ చేశారు.వారికి ఆలయ ఉత్సవ కమిటీ,వెదురుగట్ట గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచున్నామని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ చిలుక సంజీవ్ తెలిపారు.

# పద్మశాలి మహాసభ కి తరలి వెళ్లిన మండల పద్మశాలి కులస్తులు



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 09( అక్షరం న్యూస్)**
హైదరాబాదులో ఆదివారం రోజు జరగనున్న పద్మశాలి మహాసభకు చొప్పదండి మండల అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తులు తరలి వెళ్లారు. ఆయన వెంట మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఎలిగేటి మల్లేశం, నాయకులు చిందం లక్ష్మీనారాయణ. భీమనాతిని చంద్రయ్య,దూస శ్రీనివాస్,మచ్చ సత్యనారాయణ, దూస మురళి,ఉడుత రాయమల్లు, ఎలిగేటి శ్రీనివాస్, అలిశెట్టి కనకయ్య. ఎలిగేటి రాజయ్య, శంకరయ్య, అన్ని గ్రామాల పద్మశాలి కుల బాంధవులు తరలి వెళ్లారు.

# వివాహవేడుకలకుహాజరైనమాజీఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 9/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని ముత్యపు రాఘవులు కళ్యాణ మండ పంలో ఆదివారం జరిగిన ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన పద్మక్క కుమారుడి వివా హ వేడుకలకుఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జా జాలసురేందర్ హాజరయ్యారుఈసందర్భం గా ఆయన నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్ర మంలో మండల బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు ఆదిములం సతీష్ సొసైటీ చైర్మన్ న ర్సింలు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సాయి లు బీ ఆర్ఎస్ నాయకులు శ్రవణ్ కుమార్ ( రాజు) వెంకన్న బబ్లూదయాకర్ రవి నాగ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# కాఫీలో నెయ్యి కలుపుకొని తాగితే....!



నెయ్యిలో ఒమెగా 3, 6, 9 లాంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందుకే కాఫీలో నెయ్యి కలుపుకొని తాగితే శరీరంలో హెల్దీ ఫ్యాట్ పెరుగుతుంది. జీవక్రియ మెరుగవుతుంది.నెయ్యి కాఫీ ఉదయాన్నే తాగడం వల్ల కడుపు ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. అసిడిటీ సమస్యలు తగ్గడంతో పాటు జీర్ణక్రియ మెరుగ్గా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది.నెయ్యి కాఫీ తాగడం వల్ల ఆరోగ్యానికి కొన్ని ప్రయోజనాలు చేకూరుతాయి. ఉదయాన్నే నెయ్యి కలిపిన కాఫీ తాగితే శరీరానికి పోషకాలు అందడం, బరువు తగ్గడం సహా బెనెఫిట్స్ ఉంటాయి. ఇందుకోసం ముందుగా సాధారణంగా కాఫీ తయారు చేసుకోవాలి. ఓ గ్లాసు కాఫీలో ఓ స్పూన్ దేశీ నెయ్యి వేసుకొని మరిగించుకోవాలి. ఆ తర్వాత స్టవ్ మీది నుంచి దించేసుకొని నెయ్యి కాఫీ తాగొచ్చు. ఇంకా బాగా కలవాలంటే బ్లెండ్ కూడా చేసుకోవచ్చు.ఘీ కాఫీ తాగడం వల్ల శరీరంలో ఎనర్జీ పెరుగుతుంది. మూడ్ కూడా మెరుగ్గా ఉంటుంది. నెయ్యిలో విటమిన్ ఏ,ఈ,కే లాంటి విటమిన్లు ఉంటాయి. దీంతో నెయ్యి కాఫీ తాగడం వల్ల ఇవి శరీరానికి అందుతాయి. అలాగే, శరీరానికి వెచ్చదనాన్ని కూడా ఈ కాఫీ కలిగిస్తుంది. నెయ్యి కాఫీ వల్ల జీర్ణక్రియకు మేలు జరుగుతుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేస్తుంది.నెయ్యి కాఫీ తీసుకోవడం వల్ల వాపును తగ్గించడంలో, పేగు లైనింగ్‌కు సహాయకారిగా ఉపకరిస్తుంది. హార్మోన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మానసిక స్థితిని, ఏకాగ్రత పెరిగేలా చేస్తుంది. నెయ్యిలో విటమిన్ ఎ, ఇ, కె పుష్కలంగా ఉన్నాయి. ఆకలిని తగ్గిస్తుంది. దీని వల్ల త్వరితగతిన బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. మొండి కొవ్వులను కరిగించటంలో కూడ ఇది సహాయపడుతుంది. నెయ్యి కాఫీ జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి కాఫీ రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనది. ఇది బరువు తగ్గించేందుకు తోడ్పడుతుంది. పొట్టలోని యాసిడ్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. నెయ్యి కలిపిన కాఫీ తాగడం బరువు తగ్గేందుకు కూడా ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన ఫ్యాట్ అందించడం, తరచూ ఆకలి కాకుండా ఈ కాఫీ చేయగలదు.

# పసుపు రంగు దంతాలతో ఇబ్బందిపడుతున్నారా..?

## -ఇలా చేస్తే మీ చిరునవ్వులో మెరుపు ఖాయం..!!



తెల్లటి ముత్యాల్లాంటి దంతాలు ఉండాలని అందరూ కోరుకుంటారు. కానీ, కొందరికీ పళ్లు పసుపు పచ్చగా మారుతుంటాయి. ఇలాంటి పళ్ల కారణంగా వారు నలుగురిలో నవ్వడానికి కూడా వెనుకాడతారు.మనం తినే ఆహారాలు, తాగే పానీయాలు, వయస్సు కారణంగా దంతాల సమస్యలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అయితే, పళ్లపై పేరుకుపోయిన పసుపు రంగును తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా కూడా ఎలాంటి లాభం ఉండదు. కానీ, ఇంట్లో లభించే కొన్ని పదార్థాలు ఉపయోగించడం వల్ల మీ దంతాలు తెల్లగా ముత్యాల్ల మెరుస్తాయి. అంతేకాదు.. చిగుళ్లు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. అలాంటి పదార్థాలేవో ఇక్కడ తెలుసుకుందాం..ఉప్పు..ఉప్పును ఉపయోగించి పళ్లపై పేరుకుపోయిన మరకలను తొలగించుకోవచ్చు.ఇందుకోసం కొద్దిగా ఉప్పు వేలితో తీసుకుని దంతాలను తోముకోవడం వల్ల పసుపు రంగు తొలగిపోయి తెల్లని రంగు వస్తుంది. సుమారు 1-2 నిమిషాలు ఉప్పుతో మీ దంతాలను బ్రష్ చేయండి. అంతేగానీ, పళ్లను గట్టిగా రుద్దకుండా జాగ్రత్తగా తోముకోవాలి.. ఎందుకంటే ఎక్కువ గట్టిగా బ్రష్ చేయడం వల్ల పంటి ఎనామిల్, చిగుళ్లు దెబ్బతింటాయి. బ్రష్ చేసిన తర్వాత మీ నోటిని నీటితో బాగా కడగాలి. ఇలా రోజూ చేయడం వల్ల దంతాలకు రంగు వస్తుంది.కొబ్బరి నూనె పుల్లింగ్ కూడా నోటిని శుభ్రపరుస్తుంది. చిగుళ్ళ ఆరోగ్యానికి మంచిది. పుసుపు దంతాలు తెల్లగా మారుతాయి. మీ నోటిలో నూనె పోసుకున్న తర్వాత, 10-20 నిమిషాల పాటు పుక్కిల్లించాలి.. ఇది నోటిలోని అన్ని భాగాలకు చేరేలా చూసుకోవాలి. ఇందుకోసం మంచి స్వచ్ఛమైన కొబ్బరి నూనెను మాత్రమే ఉపయోగించాలి.



# గది అందాన్ని పెంచే గోడ చిత్రాలు

కళలపై ఆసక్తి ఉండేవారు...ఇంటి అలంకరణలో వాటిని చేర్చుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. వాటిలో చిత్ర కళ తీరే వేరు. దీంతో గోడల అందాన్ని రెట్టింపు చేయొచ్చనీ, అయితే, వీటి ఎంపికలో మాత్రం మన అభిరుచి కనిపించాలని సూచిస్తున్నారు నిపుణులు.ఇంట్లోకి అడుగుపెట్టిన వెంటనే కనిపించే ముందుగది, హాల్‌లోని గోడను ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దాలంటే రవివర్మ వంటి కళాకారుల కుంచె నుండి జాలువారిన మహారాణి కళాఖండం ఎంపిక మంచిది. అలాగే సృజనాత్మకత ఉట్టిపడే గిరిజన, జానపద లేదా గ్రామీణ సంస్కృతి ప్రతిఫలించే చిత్రాలను కూడా ముందుగది గోడకు అలంకరణగా అమర్చొచ్చు. సాధనకు.. మనసుకు నచ్చిన సంగీతం వినేవారికి ముందుగదిలో వాలుకుర్చీ లేదా ఊయల ఏర్పాటు ఉంటే గది గోడకు వర్లీ లేదా తం జావూరు చిత్రలేఖనం సరైన ఎంపిక. అలాగే పడకగది గోడపై ఫ్రేంలో గులాబీలు విరబూసిన తోట లేదా కడలితీరం వంటివి మన సుకు ప్రశాంతత అందిస్తాయి.సహజంగా.. ఆఫీస్ వర్క్ లేదా పిల్లల గోడలకు ప్రకృతిని అద్దేలా గోడంతా పెయింటింగ్ వేయించుకోవచ్చు.

# తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు కంప్యూటర్ అందజేత



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ మార్చి 9/అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లా భిక్కనూరు మం డలంలోని తలమడ్ల గ్రామంలోని మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాలకుఇందూరి నరేష్ కుమార్ యూఎస్ఏ (కామారెడ్డి) త నతండ్రి కీర్తిశేషులు లక్ష్మగౌడ్ (విశ్రాంత ఉ పాధ్యాయుడు) జ్ఞాపకార్థం కంప్యూటర్‌ను పాఠశాలకు వితరణ చేశారు ఈ సందర్భం గా పాఠశాల సిబ్బంది గ్రామస్థులు అతనికి కృతజ్ఞతలుతెలిపారుఅనంతరంరాజంపేట ఎంఈఓ పూర్ణచంధర్ ఇందూరి నరేష్ కు మార్ ను సన్మానించి అభినందనలు తెలి పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఇందూరి రమేష్ కుమార్ పాఠశాల సిబ్బంది గంగామోహన్ కవిత దు ర్గాప్రసాద్ సునీల్ తదితరులు ఉన్నారు

# చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాముని వనిత**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చ్ 9 (అక్షరం న్యూస్): చేనేత కార్మికులు తీసుకొనటువంటి వ్యక్తిగత రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ జీవో నెంబర్ 56 లో భాగంగా 2017 నుండి 2024 లో తీసుకున్నటువంటి చేనేత కార్మికులకు రుణమాఫీని చేశారు. తెలంగాణ లో నేత కార్మికులకు 33 కోట్లు రుణమాఫీ జరిగిందని ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం చేసేవారికి రైతు రుణమాఫీ ఎలా జరిగిందో అలాగనే నేతన్నల కార్మికులకు కూడా రుణమాఫీ జరిగిందని అన్నారు. ఈ రుణమాఫీ చేసినందుకు గాను సీఎం రేవంత్ కి, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శీనన్న కు, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ కి రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై తాతా మధు చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

- **చింతిరాల అరుణ్ రాజ్.**
- **ఎమ్మెల్సీ తాత మధు నోరు అదుపులో పెట్టుకో.**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని విమర్శించే అంత స్థాయి నీది కాదు.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 9/ అక్షరం న్యూస్ : జరిగిన ఒక ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను విమర్శిస్తూ సిగ్గుందా లజ్జ ఉందా అంటూ మాట్లాడిన తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలి లేదంటే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిల్లో ఉంచి కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీ టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా. మీ ప్రభుత్వం సర్పంచులకి బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు మర్చిపోయావా. కార్ రేస్ ల దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమిషన్లు తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టింది మీరు కాదా. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేస్తున్న మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత మీకు లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నావా. ఎమ్మెల్సీగా భద్రాచలం నియోజకవర్గనికి మీ ప్రభుత్వం ఉన్నప్పుడు నువ్వు చేసిన అభివృద్ధి ఏంటి ఎన్ని నిధులు తెచ్చావు ఎక్కడ అభివృద్ధి చేశావు ముందు అది చెప్పు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే జనాలు చూస్తూ ఊరుకోరు తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకో.

# సుందరయ్య నగర్‌లో తన స్వంత ఖర్చులతో బోర్ మోటార్ కు రిపేర్ చేయించిన మాజీ కౌన్సిలర్ “రాజు”



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/మార్చ్ 9 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 36 వ వార్డు సుందరయ్య నగర్ సిక్కువాడలో నీటి బోరు మోటార్ పని చేయకపోవడంతో నీటి కొరత ఏర్పడింది. దీనిని తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు స్పందించి తక్షణమే 6000 రూపాయల తన స్వంత ఖర్చుల తో బోరు మోటార్ కు రిపేర్ చేయించి 36వ వార్డు ప్రజలకు దాహం తీర్చారు. వచ్చే వేసవి కాలంలో ఎవరూ ఇబ్బంది పడద్దని అవసరమైతే నీటిని ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తానని అన్నారు. దయచేసి వార్డ్ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటిని వృథా చేయవద్దని ఈ సందర్భంగా కోరారు.వచ్చే వేసవి కాలంలో ప్రజలు బోర్ మోటార్ ను ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు.

# న్యాయస్థానం తీర్పును అమలు చేయని కామారెడ్డి జిల్లా సర్వేయర్

- **పట్టించుకోని జిల్లాకలెక్టర్ ఆర్ డి ఓ తహసిల్దార్**
- **2016 సంవత్సరం నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితుడు**
- **కోర్టు తీర్పు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలే**
- **70 సంవత్సరాల వృద్ధుడు ఇప్పటికీపట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నంలోనే ఉన్నాడు**
- **న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటా:బాధి తుడు: అన్నారపు వెంకటరెడ్డి**



కామారెడ్డి జిల్లా/-కామారెడ్డి -ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా కేంద్రానికిచెందిన అన్నారపువెంకట్ రెడ్డి (70)తనభూమిని దౌర్జన్యంగా ఇతరులు క బ్జా చేయడంతో దానిని తిరిగిసాధిం చుకు నేందుకు2016నుండి మండలతహసిల్దార్ ఆర్డిఓ జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగాడురెవిన్యూ అధికారు లు స్పందించకపోవడంతో 2018 సంవత్స రంలో తన సర్వే నెంబరు 406 భూమిలో నుండి జయరామ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి రెండు ఎకరాల 30 గుంటల భూమిని కబ్జాచేశాడని తనకు న్యాయం చేయాలని కోరుతూకామారెడ్డి కోర్టును ఆశ్రయించాడు 2019లో స్పందించిన కోర్టు జయింట్ కలె క్టర్ ఆధ్వర్యంలో విచారణ పూర్తిచేసి హద్దు లునిర్ణయించారు అట్టి హద్దులను జయరాం అనేరియల్ఎస్టేట్ వ్యాపారి తొలగించడంతో అతనుతిరిగి తహసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ వ ద్దకువెళ్లి మొరపెట్టుకున్నాడురెవిన్యూ అధి కారులు స్పందించకపోవడంతో బాధితుడు 2019 సంవత్సరంలో హైకోర్టును ఆశ్రయిం చాడుహైకోర్టు సైతంఅన్నారపు వెంకట్ రె డ్డికి అనుకూలంగా తీర్పుఇచ్చి ప్రత్యక్షంగా రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరికి కామా రెడ్డి జిల్లా కలెక్టర్ కు కామారెడ్డి ఆర్డిఓకు కామారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్ సర్వేయర్ కు కామారెడ్డి తాసిల్దార్ తో సహా కామారె డ్డి రూరల్ పోలీస్ స్టేషన్ అయిన దేవునిప ల్లి ఎస్సైతో పాటుకబ్జాదారుడు బానోతు జ యరాములకు నోటీసులను జారీ చేసింది అయినప్పటికీ ఇప్పటివరకు తనకు తన భూమిలో హద్దులు చూపించడం లేదని ఆ యన గత కొద్ది రోజులుగా జిల్లా కలెక్టర్ ఆ ర్డిఓ కామారెడ్డి తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు

### నన్ను భయభ్రాంతులకు గురిచేశారు

తన భూమిని తనకు ఇప్పించాలని వివిధ అధికారులచుట్టూ తిరుగుతున్న సమయం లో తన భూమిని కబ్జా చేసినబానోత్ జయ రాం అనుచరులు తనను భయభ్రాంతులకు గురి చేశారని తాను తన రక్షణ కోసం పిస్తో ల్ ఇవ్వవలసిందిగా సైతం కామారెడ్డి జిల్లా ఎస్పీకి అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు రియ ల్ ఎస్టేట్ వ్యాపారి బానోత్ జయరాంకు త న పక్కనే ఉన్న స్థలం జమానులైన లాబిశె ట్టి రమేష్ కుమార్ కొక్కొండ శ్రీనివాస్ బి రా జు బి చిన్న నరసయ్య పిలక్ష్మి కేమురళి యాదవ్ గరిగె మల్ల గౌడ్ గరిగ యాదగౌడ్ అనే వ్యక్తులు వారి భూమిని ఇతనికి వెంచ ర్ నిమిత్తంవిక్రయించారుసంబంధిత రియ ల్ ఎస్టేట్ వ్యాపారి పనిలోపనిగాతనభూ మిని కూడా కబ్జా చేసి అతని భూదాహానికి నన్ను బలి చేశాడని ఆయన ఆవేదన వ్య క్తం చేస్తున్నాడు తనకు న్యాయం జరిగే వ రకుపోరాడుతూనే ఉంటానని ఇప్పటికైనా రెవిన్యూ సిబ్బంది వెంటనేస్పందించి తన కున్యాయం చేయాలని కోరుతున్నాడు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.....!

**హాజరైన జాతీయ అధ్యక్షులు బి.వి రాజు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 9/ అక్షరం న్యూస్ : దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మహిళల ఆటపాటలతో ఉత్సాహభరిత వాతావరణం లో కొనసాగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వాలను జాతీయ అధ్యక్షులు బివి రాజు జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆటపాటలతో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ మూర్తులను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం పూజల లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహిళా ప్రతినిధుల సభలో జాతీయ అధ్యక్షులు బివి రాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకీ పెరిగిపోతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా మహిళా సాధికారికత కోసం అనేక రూపాలలో సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రధానంగా ఒంటరి మహిళలకు అండగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నిలిచి వారి సమస్యలపై వీలైనంతవరకు పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడంతోపాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు అయిన పూజల లక్ష్మి సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తివంచన లేఖన కృషి చేస్తుందని ఆమె బాటలో మహిళలందరూ పైనుంచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఉద్దేశంతో దిశ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు అయిన పూజ లక్ష్మికి జ్ఞాపక బివి రాజు అందించారు

# రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పాత్రికేయ సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 9 /అక్షరం న్యూస్ : అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారు సొంత పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి పేరు మర్చిపోతున్నారు కాంట్రాక్టర్ కమిషన్లు ఇసుక దందాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా 30శాతం పైగా రైతు రుణమాఫీ కాలేదు.కాంగ్రెస్ వస్తే కష్టాలు కొనితెసుకున్నట్టనేది అర్థమవుతుంది మళ్లీ పాత రోజులు పల్లెల్లో దర్శనమిస్తున్నాయి ఏరియా బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలబల్సిన పరిస్థితి వచ్చింది పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఒక్క వాటర్ ట్యాంక్ కూడా రాలేదు ఇప్పుడు హైదరాబాద్ నగరం ఎటు చూసిన వాటర్ ట్యాంకులు దర్శినిస్తున్నాయి గోదావరి పరివాహ ప్రాంతమంతా ఇసుక వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది.

ఇసుక మాఫియా మీద ఉన్న ప్రేమ ప్రజల మీద కాంగ్రెస్ సర్కార్ ప్రేమ లేదు 2000 రూపాయల పింఛను 4000 పెంచుతామని చెప్పి పింఛను పెంచే ఆలోచన లేకుండా కాలయపన పనిచేస్తున్న కాంగ్రెస్‌రాష్ట్ర సచివాలయం ముందు కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారు అంటే తెలంగాణ రాష్ట్ర పరువు కాంగ్రెస్ ప్రభుత్వం నడి బజార్లో తీసివేస్తుంది..రాష్ట్రంలో పేద గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన కేసీఆర్ కిట్టు ఎందుకు ఇప్పుడు ఇవ్వడం లేదు..రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కేసీఆర్ కొనసాగించారు...

### ఉత్తర తెలంగాణ అంతా నీళ్లు లేకుండా ఎండిపోతుంది

నీళ్ల కోసం మరో పోరాటం చేసే సమయం ఆసన్నమవుతుంది

కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రథోత్సవ వేడుకకు బీఆర్ఎస్ సిద్ధం అవుతుంది ఏప్రిల్ 27న లక్షలాదిమంది మధ్య వరంగల్ నగరంలో బహిరంగ సభ జరగబోతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీగా బహిరంగ సభ చేయడానికి ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,కో కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, మండల నాయకులు అయినలా రామకృష్ణ,గోసుల వెంకట శ్రీనివాస్, చిట్టిమల్ల అనిల్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ప్రియాంక

# ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే

- పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు
- డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం




న్యూఢిల్లీ,మార్చి8(అక్షరం న్యూస్:

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# పద్మ శ్రీ హిల్స్ లో మంచినీటి కోసం రెండవ రోజు ఆందోళన

### ఆందోళనకారులకు సర్ది చెప్పిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 09 / అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పద్మశ్రీ హిల్స్ లో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సత్వరమే పరిష్కరించాలని కాలనీవాసులు నిరసన బాట పట్టారు. ఈ మేరకు పద్మశ్రీ హిల్స్ వాసులు రెండో రోజు సన్ సిటీ ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఖాళీ బిందెలతో పలువురు మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే తమకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించారు. ఈ విషయమై వెంటనే ఆయన సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. సమస్య పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన ఆందోళనకారులకు హామీ ఇచ్చారు.

# పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !




హైదరాబాద్,మార్చ్ 9/ అక్షరం న్యూస్:

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్దం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనే జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ది ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా

లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

# జనగణనతో తేలనున్న అసలు జనాభా

- జనగణనతో తేలనున్న అసలు జనాభా
- జనాభా ప్రాతిపదికన ప్రణాళికలు అవసరం



న్యూఢిల్లీ,మార్చి8అక్షరం న్యూస్:

మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది. అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో

ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్దతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటిసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందులో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.

# ఖిలాషాపురం గ్రామ దేవతల ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా వీరస్వామి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి (అక్షరం న్యూస్) మార్చి09:

మండలంలోని ఖిలాషా పురం గ్రామంలో త్వరలోనిర్వహించే దుర్గమ్మ, ఎల్లమ్మ పండుగల ఉత్సవ కమిటీని ఆదివారం ఎ నుకున్నారు ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా జిట్టేవీరస్వామి యాదవ్,గౌరవ అధ్యక్షులు గా ముప్పిడిశ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులు గా దండుగులరాజు, కాయితాలకుమార్, జీడికంటిరాజు కుమార్, ప్రధాన కార్యదర్శి గజ్జి.వీరవజ్రయ్య,సహాయ కార్యదర్శిఅంగిరేకుల.సారయ్యబండమీది.వెంకన్న కోశాధికారి తాడురి.సత్తయ్య,సలహా కమిటీ సభ్యులుగా నక్కశంకరయ్య,.భూషెట్టి.కుమార్,శివరాత్రికొమురయ్య దొంగమహిపాల్ రెడ్డి,కావటియాదగిరి, కాయితాలఉప్పలయ్య, కోడిధేటిసిద్దయ్య, బాల్నేరాజయ్య, కెంసారపువెంకటయ్య, రాపాకనాగరాజు,చెవ్వశ్రీనివాస్ (డీలర్)లను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# చిత్రోదయం

## హాస్య బ్రహ్మ శంకర నారాయణకు ఘన సత్కారం



శిల్పారామం: హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ గత 50 సంవత్సరాలుగా తెలుగు సాహిత్యానికి చేసిన కృషికి గుర్తింపుగా, రమ్యా నాయుడు ఆధ్వర్యంలో శ్రీరాగ రమ్య సాంస్కృతిక సేవా సంస్థ శిల్పారామంలో ఆయనకు ఘనంగా స్వర్ణోత్సవ సన్మాన కార్యక్రమాన్ని (శనివారం) నిర్వహించింది. ఈ సందర్భంగా కళా నీరాజనం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కనువిందయిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. నాట్య గురువులు వై.అనంత లక్ష్మి, రేవతి రామినేని, కె.వి.పూర్ణిమా రామకృష్ణ శిష్యబృందాలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కెనడా వాస్తవ్యురాలయిన శక్తి అంజన నృత్య ప్రదర్శన చేసి ప్రేక్షకుల మన్ననలు పొందారు.సత్కారగ్రహీత, హాస్య బ్రహ్మ, ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ శంకర నారాయణ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలలో పుణ్యక్షేత్రాలతో పాటు అనేక నగరాల్లో 300 కార్యక్రమాలను నిర్వహించిన శ్రీ రాగ రమ్య సంస్థ తనను సత్కరించడం అదృష్టమని అన్నారు.రమ్యా నాయుడు మాట్లాడుతూ.. శంకర నారాయణ సత్కారంతో పాటు మహిళా దినోత్సవం సందర్భంగా కూడా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

## మలయాళ దర్శకుడితో.. శివ కార్తికేయన్



ఇటీవల కాలంలో ఓ భాషలో సినిమా హిట్ అయితే ఆయా దర్శకులతో సినిమా చేసేందుకు ఆరాట పడుతున్నారు హీరోలు. భాషతో సంబంధం లేకుండా సినిమా చేయడానికి ముందు కొస్తున్నారు. తెలుగు హీరో– తమిళ దర్శకుడు, తమిళ హీరో – మలయాళ దర్శకుడు ఇలా కాంబినేషన్స్ సెట్ అవుతున్నాయి. తాజాగా ఇలాంటి ఒక కాంబినేషన్ సెట్ అయిందని తెలుస్తోంది. 'అమరన్' (%ూాఝుతీఝఅ%) విజయంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు శివ కార్తికేయన్. దీంతో ప్రస్తుతం ఆయనతో సినిమాలు చేసేందుకు పరభాషా దర్శకులు కథలు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే ఇప్పుడాయన మలయాళ దర్శకుడు చెప్పిన కథకు పచ్చజెండా ఊపినట్లు తెలిసింది.
(2018 Movie) విజయంతో ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్. తాజా సమాచారం ప్రకారం అయన దర్శకత్వంలోనే శివ కార్తికేయన్‌తో ఓ చిత్రం చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని.. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని నిర్మించే అవకాశముందని కోలీవుడ్ లో వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రతినాయకుడి పాత్ర కోసం ఆర్య పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం కార్తికేయన్ నటించిన 'మదరాసి' విడుదలకు సిద్ధమవుతుండగా.. 'పరాశక్తి' చిత్రీకరణ దశలో ఉంది.

## రెండు సినిమాల్లోనూ డ్యూయెల్ రోల్..



తమిళ స్టార్ సూర్య చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. రెట్రో , సూర్య 45 (45), వాడివాసల్ ) చిత్రాలతో ఆయన బిజీగా ఉన్నారు. వీటిలో సూర్య వరుసగా ద్విపాత్రాభినయం చేయనున్నారని టాక్ నడుస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ పాన్ ఇండియా చిత్రంలో సూర్య న్యాయవాదిగా, అయనార్‌గా రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం అయనార్ పాత్రకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు కోలీవుడ్ మీడియా చెబుతోంది. ఇది ఆధ్యాత్మిక అంశాలతో నిండిన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందు తోంది. ఇక ఈ సినిమా తర్వాత సూర్య చేయనున్న 'వాడివాసల్'లోనూ.. ఆయన తండ్రీ–కొడుకుగా ద్విపాత్రాభినయంతో అలరించనున్నట్లు తెలుస్తోంది. దీనికి వెట్రిమారన్ దర్శకుడిగా వ్యవహరించనున్నారు. గతేడాది కంగువా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు . శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పరాజయాన్ని చవిచూసింది.

# వైభవంగా ఐఫా ఓటీటీ అవార్డుల వేడుక



భారతీయ సినీ పరిశ్రమ ప్రత్యేకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక కనుల పండుగగా ప్రారంభమైంది. జైపుర్ వేదికగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, డిప్యూటీ సీఎం దియా కుమారితో పాటు సినీ ప్రముఖులు కరీనాకపూర్, షారుక్‌ఖాన్, కృతి సనన్, షాహిద్ కపూర్, కరణ్ జోహార్, బాబీ దేవోల్ తదితరులు సందడి చేశారు. ఈ వేడుకకు బాలీవుడ్ యువ హీరో కార్తీక్ ఆర్యన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి జరిగిన ఈవెంట్‌లో ఐఫా డిజిటల్ అవార్డులను ప్రదానం చేశారు. ఓటీటీలో విశేష ఆదరణ సొంతం చేసుకున్న సినిమాలు, సిరీస్‌లకు పురస్కారాలు అందించారు. ఓటీటీ సినిమాలకు సంబంధించి



ఉత్తమ నటిగా కృతిసనన్ –దో పత్తి), ఉత్తమ నటుడిగా విక్రాంత్ మస్సే ( – సెక్టార్ 36) విజేతలుగా నిలిచారు. ఆదివారం సాయంత్రం జరగనున్న వేడుకలో చిత్ర రంగానికి సంబంధించి అవార్డులు అందజేయనున్నారు.

ఐఫా డిజిటల్ విన్నర్స్

ఉత్తమ చిత్రం: అమర్ సింగ్ చంకీలా

ఉత్తమ నటుడు: విక్రాంత్ మస్సే (సెక్టార్ 36)


ఉత్తమ నటి: కృతి సనన్ (దో పత్తి)

ఉత్తమ దర్శకుడు: ఇంతియాజ్ అలీ (అమర్ సింగ్ చంకీలా)

ఉత్తమ సహాయ నటుడు: దీపక్ (సెక్టార్ 36)

ఉత్తమ సహాయ నటి: అనుప్రియా గోయెంకా (బెర్లిన్)

# కోరిన మార్పు వచ్చింది.. ఇంకా రావాలి



జైపూర్‌లో జరిగిన ఐఫా ) ఉత్సవంలో బాలీవుడ్ తారలు సందడి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నటి మాధురీ దీక్షిత్ ) మాట్లాడారు. "చిత్రసీమలోని మహిళలు ప్రతిసారీ తమని తాము నిరూపించుకోవాల్సి వస్తోంది. హీరోల్లాగే మేమూ ప్రేక్షకులను ఆకర్షించగలం. అందరం సమానమే. పారితోషికం విషయంలో కూడా వ్యత్యాసం అలాగే కొనసాగుతుంది. నా కెరీర్‌లో ఎన్నో గొప్ప బలమైన పాత్రలు చేయగలిగాను. 'బేటా', 'దిల్', 'రాజా', 'దిల్ తో పాగల్ హై'.. ఇలా చాలా ఉన్నాయి. నిజంగా నేను ఎంతో ఆస్వాదిస్తూ చేసిన ఒకే ఒక్క చిత్రం 'మృత్యుదండ్'. మాధురీ కమర్షియల్ చిత్రాలే బాగా చేయగలదు అనుకొనేవారు. అలాంటి సమయంలో నాకు ఈ చిత్రంలో అవకాశం వచ్చింది. మహిళా సాధికారతను గొప్పగా చూపించిన పాత్రను ఇందులో నేను పోషించాను. ఓ మహిళ తలెత్తుకొని నిలిచి తనేంటో చెప్పిన చిత్రం. ఒకప్పుడు హెయిర్ డ్రెస్సింగ్ లాంటి ఒకటో రెండో విభాగాల్లో మాత్రమే స్త్రీలు కనిపించేవారు. నెమ్మదిగా అది మారుతూ వచ్చింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ప్రతి విభాగంలో ఉన్నారు. నిజంగా ఇది చాలా పెద్ద మార్పు" అని అన్నారు.

ఆస్కార్ అవార్డ్ గ్రహీత గునీత్ మోంగా మాట్లాడుతూ "పారితోషికం విషయంలో హీరోహీరోయిన్ల మధ్య చాలా వ్యత్యాసం ఉంది. ఈ విషయంలో నటులు స్పందించాల్సిన అవసరం ఉంది. నాయికా ప్రాధాన్య చిత్రం 'స్త్రీ 2' భారీగా వసూళ్లు తీసుకొచ్చింది. ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేయగల సత్తా మహిళల్లో ఉంది. దాని కోసం అవకాశాలు మనమే సృష్టించుకోవాలి. గణాంకాలు చూస్తుంటే కాస్త బాధగానే ఉంది. దర్శకుల్లో మహిళలు మూడు శాతం కంటే తక్కువే ఉన్నారు. నటుల్లో 9 శాతం కంటే తక్కువే ఉన్నారు. కానీ ఈ పరిస్థితి మారాలి" అన్నారు.

### ఇదే అందరూ కోరుకునేది: మధుబాల

"ఏది చెబితే అది చేయాల్సిన పరిస్థితి ఒకప్పుడు నాయికలకు ఉండేది. కానీ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు కదా. ఇప్పుడు మారాయి. నేటితరం పక్కా ప్రణాళికతో సినిమాల్లోకి వస్తున్నారు. అందరూ సమానమే అనే ఆలోచనతోనే పనిచేస్తున్నారు. ఇదే అందరూ కోరుకునేది".

### ఎంతమారితే అంత మంచిది: షబానా అజ్మీ


"సినిమాల్లో మహిళలుఅంటే గ్లామర్‌డాల్స్ అనే పరిస్థితే ఉండేది. కానీ ఇప్పుడు అన్ని శాఖల్లోనూ వాళ్లు సత్తా చాటగలరు. ఒకప్పటితో పోల్చుకుంటే ఆ పరిస్థితిలో కొంత మార్పువచ్చింది. అన్ని విభాల్లోనూ మహిళలు దూసుకుపోతున్నారు. అసమానతలు ఎంత తగ్గితే చిత్రసీమకు అంత మంచిది."

"అగ్ర నటులకు దీటుగా నాయికలు నటిస్తున్నారు. అలాంటి కథలతో దర్శకరచయితలు ముందుకొస్తున్నారు. నటీమణులు ఒక్క భాషకే పరిమితం కావడం లేదు. మంచి పాత్ర అయితే ఎక్కడైనా చేయడానికి సిద్ధంగానే ఉంటున్నారు. తామేంటో నిరూపించుకోవడానికి కంఫర్ట్ జోన్ దాటి మరీ ముందుకెళు తున్నారు" అని జ్యోతిక అన్నారు.

# ఫైనల్ మ్యాచ్‌లో చాహల్ సందడి..

### అతడితో ఉన్న బ్యూటీ ఎవరంటే..

దుబాయ్ వేదికగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీ–2025 ఫైనల్‌లో సాధారణ అభిమానులతో పాటు పెద్ద ఎత్తున సెలెబ్రిటీలు కూడా హాజరయ్యారు. అందులో సినీ, వ్యాపార ప్రముఖులు ఉన్నారు. ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కూడా అటెండ్ అయ్యాడు. కివీస్ ఇన్నింగ్స్ సమయంలో వికెట్లు పడిన ప్రతిసారి అతడు నవ్వుతూ, ఎంజాయ్ చేస్తూ కనిపించాడు. భారత ఆటగాళ్లను అతడు ఎంకరేజ్ చేశాడు. అయితే అతడి పక్కన ఓ మిస్టరీ గర్ల్ కూడా సందడి చేసింది. దీంతో ఎవరామె.. అని అంతా ఆలోచించసాగారు. మరి.. ఆ బ్యూటీ ఎవరో ఇప్పుడు చూద్దాం..



### పుకార్లకు ఊతం..

చాహల్ పక్కన కూర్చొని అతడితో సన్నిహితంగా కనిపించిన బ్యూటీ మరెవరో కాదు.. ప్రముఖ ఆర్జే మహ్వాష్ అని తెలుస్తోంది. స్టార్ స్పిన్నర్‌తో ఆమె డేటింగ్ చేస్తోందని ఈ మధ్య బాగా పుకార్లు వచ్చాయి. వీళ్లిద్దరూ రెస్టారెంట్‌లో సందడి చేసిన పలు ఫొటోలు దీనికి మరింత ఊతమిచ్చాయి. ఇప్పుడు ఇద్దరూ కలిసి చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో హల్‌చల్ చేయడం, సన్నిహితంగా కనిపించడంతో ఆ వార్తలు నిజమేననే అనుమానాలు మరింత బలపడే అవకాశం ఉంది. కాగా, చాహల్–ధనశ్రీ జంటకు విడాకులు కన్ఫర్మ్ అయ్యాయని.. బాంద్రా కోర్టు వీళ్లకు డివోర్స్ మంజూరు చేసిందని వినిపిస్తోంది. విడాకుల వార్తల వేళ మరో బ్యూటీతో చాహల్ సందడి చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ఛాంపియన్ టీమిండియా..







## చరిత్ర సృష్టించిన రోహిత్ సేన

టీమిండియా చరిత్ర సృష్టించింది. పటిష్టమైన న్యూజిలాండ్‌ను ఓడించి సగర్వంగా ఛాంపియన్స్ ట్రోఫీని సాధించింది (%×అస ఐం చీఓ%). రోహిత్ శర్మ సారథ్యంలో వరుసగా రెండో ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. కోట్లాది మంది అభిమానులను మురిపించింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ (83 బంతుల్లో 76) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ఛేజింగ్‌ను సులభం చేశాడు. మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్ (48), అక్షర్ పటేల్ (29), కేఎల్ రాహుల్ (34) రాణించడంతో టీమిండియా టార్గెట్‌ను ఛేదించింది 252 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ (31)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 105 పరుగులు జోడించాడు. టీమిండియా విజయం లాంఛనమే అనుకున్న దశలో శాంట్నర్ తొలి బ్రేక్ ఇచ్చాడు. గ్లెన్ ఫిలిప్స్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌కు గిల్ అవుటయ్యాడు. ఆ వెంటనే కోహ్లీ (1)ని బ్రేస్‌వెల్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ తర్వాత కొద్ది సేపటికే రోహిత్.. రచిన్ బౌలింగ్‌లో స్టంప్ అవుటయ్యాడు.

ఆ తర్వాత అయ్యర్, శ్రేయస్ మరోసారి చక్కటి సమన్వయంతో భాగస్వామ్యం నెలకొల్పారు. 60 పరుగులకు పైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో హార్దిక్ పాండ్యా (18) అవుటయ్యాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ (34 నాటౌట్), జడేజా (9 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో శాంట్నర్, బ్రేస్‌వెల్ రెండేసి వికెట్లు పడగొట్టారు. రచిన్ రవీంద్ర, జేమీసన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 251 పరుగులు చేసింది. డారెల్ మిచెల్ (63), బ్రేస్‌వెల్ (53), రచిన్ రవీంద్ర (37), గ్లెన్ ఫిలిప్స్ (34) కీలక పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ ఒక్కో వికెట్ తీశారు.

## ఒకప్పటి లవర్స్.. ఆత్మీయ ఆలింగనం

ఐఫా అవార్డు వేడుకలో ఆసక్తికర అంశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులు షాహిద్ కపూర్ ( కరీనాకపూర్ పక్కపక్కనే ఉండి మాట్లాడుకోవడమే కాకుండా.. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు,వీడియోలు వైరల్ అవుతున్నాయి. సుమారు 18 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి కనిపించడం బీటౌన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. 2007లో విడుదలైన 'జబ్ వి మెట్'తో క్యూట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు షాహిద్, కరీనా. ఈ సినిమా కంటే ముందు వీరిద్దరూ 'చుప్ చుప్ కే', 'ఫిదా', '36 చైనా టౌన్' వంటి ప్రాజెక్టుల్లో కలిసి పని చేశారు. దీంతో వీరిద్దరూ కొంతకాలం పాటు ప్రేమలో ఉన్నారు. 2007లో విడిపోయారు. ఆ తర్వాత కలిసి నటించినా, ఏదైనా ఈవెంట్స్‌లో పాల్గొంటే మాత్రం దూరం పాటిస్తూనే ఉన్నారు. తాజాగా జరిగిన ఐఫా కార్యక్రమంలో వీరిద్దరూ పక్కపక్కనే నిల్చొని కనిపించారు. తొలుత కొన్ని క్షణాల పాటు మాట్లాడుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ఫైనల్‌గా సరదాగా మాట్లాడుకున్నారు. నవ్వుకుంటూ ఫొటోలు దిగారు. హగ్ చేసుకున్నారు. ఈ రీయూనియన్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. "ఆదిత్య, గీత్‌లను(జబ్ వి మెట్‌లో వీరి పాత్రలు) ఇలా చూడటం సంతోషంగా ఉంది" అని కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై షాహిద్ కపూర్ మాట్లాడారు. "ఇది మాకు ఏమాత్రం స్పెషల్ కాదు. చాలా కార్యక్రమాల్లో మేమిద్దరం కలుస్తూనే ఉంటాం. మాకు సాధారణ విషయమే. మా మీట్ ప్రేక్షకులను ఆకర్షిస్తే మంచిదే" అని అన్నారు.

## మెగా ఫోన్ పడుతున్న వివాదాస్పద నటి

తెలుగుతో పాటు పరభాషల్లోనూ పలు చిత్రాలలో నటించింది రాధికా ఆప్టే. త్వరలో ఆమె హిందీ, మరాఠీ భాషల్లో ఓ సినిమాను డైరెక్ట్ చేయబోతోంది. తెలుగులో సినిమాలను డైరెక్ట్ చేసిన మహిళలను చాలా మందే ఉన్నారు. అయితే ఇటు కథానాయికగా నటిస్తూ అటు సినిమాలను డైరెక్ట్ చేసిన వారు చాలా అరుదు. ఆ కోవలోకి భానుమతి , సావిత్రి విజయనిర్మల (వంటి వారు వస్తారు. తాను నటించకపోయినా... డైరెక్షన్ చేసిన కథానాయికలో జీవిత ( ఒకరు. ఇప్పుడు పలు తెలుగు చిత్రాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించిన వివాదాస్పద నటి రాధికా ఆప్టే సైతం మెగాఫోన్ చేతిలోకి తీసుకోబోతోంది.

తెలుగులో బాలకృష్ణ సరసన 'లెజెండ్, లయన్' వంటి సినిమాలలో నటించింది రాధికా ఆప్టే. అంతేకాదు... పెద్ద చిన్న అనే తేడా లేకుండా మరికొన్ని సినిమాల్లో చేసింది. చిత్రం ఏమంటే... ఆమె నటించిన కొన్ని చిత్రాలలో బోల్డ్ క్యారెక్టర్స్ చేసి ఔరా అనిపించుకుంది. అలానే వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కొంతకాలం పాటు సోషల్ మీడియాలోనూ హల్చల్ చేసింది. ప్రస్తుతం కీర్తి సురేశ్ తో కలిసి రాధికా ఆప్టే పీరియాడికల్ థ్రిల్లర్ 'అక్క'లో చేసింది. ఇది త్వరలోనే నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇదిలా ఉంటే... తాజాగా రాధికా ఆప్టే హిందీ, మరాఠీ భాషలో ఓ సినిమాను డైరెక్ట్ చేయబోతోంది. 'కోట్యా' అనే పేరుతో రూపుదిద్దుకోబోతున్న ఈ సినిమా యాక్షన్ ఫాంటసీ అట. బలవంతంగా చేసిన మెడికల్ ఎక్స్ పర్మెంట్స్ వల్ల చెరకు కోత కార్మికురాలికి అనుకోకుండా సూపర్ పవర్స్ వస్తాయి. వాటి ద్వారా ఆమె తన కుటుంబాన్ని అప్పుల బారి నుండి ఎలా కాపాడిందనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కబోతోంది. అతి త్వరలోనే ఈ సినిమాను పట్టాలెక్కిస్తామని చిత్ర నిర్మాత విక్రమాదిత్య మోత్వానే చెబుతున్నారు. మరి నటిగా భిన్నమైన పాత్రలు చేసి మెప్పించిన రాధికా ఆప్టే దర్శకురాలిగా ఎలా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

# వరుణ్ మ్యాజికల్ డెలివరీ..

### దీన్ని ఆడే మొనగాడే లేడు

అదే మ్యాజిక్, అదే మిస్టరీ, అదే జోరు.. భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆగలేదు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో వరుణ్ రఫ్ఫాడించాడు. ప్రత్యర్థి బౌలర్లతో చెడుగుడు ఆడుకున్నాడు. ఈ టోర్నమెంట్ మొత్తం అద్భుతంగా బౌలింగ్ చేస్తూ వచ్చిన వరుణ్.. ఆఖరాటలోనూ అదే టెంపోను మెయింటెయిన్ చేశాడు. 10 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చుకొని 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్ విల్ యంగ్ (15)తో పాటు జోరు మీదున్న గ్లెన్ ఫిలిప్స్ (34)ను అతడు పెవిలియన్‌కు పంపించాడు. అయితే రెండు వికెట్లలో ఫిలిప్స్‌ది మాత్రం చాలా స్పెషల్ వికెట్ అనే చెప్పాలి.

### స్టంప్స్ చెల్లాచెదురు


కివీస్ ఇన్నింగ్స్‌లో ఫిలిప్స్ వికెట్ కీలకంగా చెప్పాలి. 2 బౌండరీలు, ఒక సిక్స్‌తో కాక మీదున్న ఈ పించ్ హిట్టర్.. మరికొన్ని ఓవర్లు ఆడి ఉంటే న్యూజిలాండ్ మరింత భారీ స్కోరు చేసేది. కీలక సమయంలో బౌలింగ్‌కు దిగిన వరుణ్.. అతడికి పెవిలియన్ దారి చూపించాడు. గూగ్లీ వేసిన మిస్టరీ స్పిన్నర్.. ఫిలిప్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. బ్యాటర్‌కు చేరువలో



పడిన బంతి.. కింద పడిన వెంటనే షార్ప్ టర్న్ అయి వికెట్ల మీదకు దూసుకొచ్చింది. ఫిలిప్స్ షాట్ కొట్టినా.. అతడి బ్యాట్‌ను దాటుకొని వెళ్లి స్టంప్స్‌ను చెల్లాచెదురు చేసింది. దీంతో కివీస్ బ్యాటర్ బిత్తరపోయాడు. ఇదేం డెలివరీ అంటూ గుడ్లు తేలేశాడు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251 పరుగులు చేసింది.

# అయ్యర్ మిస్ ఫీల్డింగ్.. బూతులు తిట్టిన అనుష్క

చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్ మ్యాచ్ చూసేందుకు భారీగా తరలివచ్చారు సెలెబ్రిటీలు. సినీ రంగంతో పాటు రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు దుబాయ్ స్టేడియంలో సందడి చేశారు. క్రికెటర్ల కుటుంబ సభ్యులు కూడా దుబాయ్‌లో ఎంటర్‌టైన్ చేశారు. టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సతీమణి అనుష్క శర్మ కూడా స్టేడియంలో హల్‌చల్ చేసింది. అయితే స్టైలిష్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్‌పై ఆమె బూతుల దండకం అందుకోవడం చర్చనీయాంశంగా మారింది. అసలు ఏం జరిగింది.. అయ్యర్‌ను అనుష్క ఎందుకు తిట్టాల్సి వచ్చింది.. అనేది ఇప్పుడు చూద్దాం..



### క్యాచ్ నేలపాలు చేయడంతో..

కివీస్ ఇన్నింగ్స్ సమయంలో అయ్యర్ ఓ క్యాచ్‌ను అందుకో వడంలో విఫలమయ్యాడు. డైవ్ చేసినా బంతిని పట్టలేకపో యాడు. దీంతో గ్యాలరీలో కూర్చున్న అనుష్క బూతులు తిడుతూ అసహనాన్ని ప్రదర్శించింది. ఎందుకు మిస్ చేశావంటూ సీరియస్ అయింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీన్ని చూసిన నెటిజన్స్.. క్యాచ్ వదిలితే మాత్రం ఇలా తిట్టడం సరైనదేనా అని కామెంట్స్ చేస్తున్నారు.

# ఐపీఎల్‌కు ముందు ముంబైకి షాక్.. 18 కోట్ల ప్లేయర్ దూరం

ఐపీఎల్-2025 సీజన్ కోసం అన్ని ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ మొదలుపెట్టేశాయి. డొమెస్టిక్ ప్లేయర్లతో పాటు ఇంటర్నేషనల్ స్టార్స్ కూడా ప్రిపరేషన్స్‌లో పాల్గొంటున్నారు. టోర్నీకి అట్టే సమయం లేకపోవడంతో ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చుకోవడం, ఫామ్‌ను అందుకోవడంలో బిజీ అయిపోతున్నారు. టాప్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ముంబై ఇండియన్స్ కూడా సన్నాహాలు షురూ చేసింది. అయితే సరిగ్గా సీజన్ ఆరంభానికి ముందు ఆ టీమ్‌కు గట్టి షాక్ తగిలింది. 18 కోట్ల విలువైన ఓ ఆటగాడు ఎంఐకి దూరమయ్యాడు. మరి.. ఎవరా స్టార్.. ఎందుకిలా జరిగింది.. అనేది ఇప్పుడు చూద్దాం..



### ఫస్ట్ వీక్ ఆడనట్లే..

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈసారి పూర్తి ఐపీఎల్ ఆడటం కష్టమేనని తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ పేస్ అటాక్‌ను లీడ్ చేసే బుమ్రా.. ఐపీఎల్ కొత్త సీజన్‌లో కనీసం 3 మ్యాచులు మిస్ అయ్యే ప్రమాదం ఉందని సమాచారం. క్యాష్ రిచ్ లీగ్ తొలి వారం అతడు అందుబాటులో ఉండటం లేదని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. వెన్నునొప్పితో బాధపడుతున్న బుమ్రా.. గాయం నుంచి కోలుకోకపోవడంతో చాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆడటం లేదు. ఇంకా ఫుల్‌గా రికవర్ కాకపోవడంతో ఐపీఎల్ తొలి వారం అతడు అందుబాటులో ఉండే చాన్స్ లేదని సమాచారం.

### మెడికల్ రిపోర్టులు ఓకే

బీసీసీఐ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. బుమ్రా మెడికల్ రిపోర్టులు బాగున్నాయట. అతడు వేగంగా కోలుకుంటున్నాడట. బౌలింగ్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడట. అయితే కంప్లీట్ రికవరీ కానందున ఐపీఎల్ తొలి మూడ్నాలుగు మ్యాచుల్లో ఆడే చాన్స్ లేదట. ఏప్రిల్ మొదటి వారంలో అతడు క్యాష్ రిచ్ లీగ్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉందని బోర్డు వర్గాల నుంచి ఉప్పందుతోంది. బుమ్రా ఇంకా ఫుల్ ఇంటెన్సిటీ, పేస్‌తో బౌలింగ్ చేయాల్సి ఉందని.. మెడికల్ టీమ్ సూచనల ప్రకారం అతడి ప్రాక్టీస్ క్రమంగా పెరుగుతూ పోతుందని సమాచారం. అతడ్ని బీసీసీఐ మెడికల్ టీమ్ దగ్గరుండి పర్యవేక్షిస్తోందని.. బుమ్రా విషయంలో తొందరపాటుకు చాన్స్ ఇవ్వొద్దనేది బోర్డు పెద్దల నిర్ణయమని వినిపిస్తోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609